శంభోమహాదేవ

# రవిగ్రహ ఫలితాలు

రవిమహర్దశ నడుస్తున్నప్పుడు జాతకుడికి లేదా జాతకురాలికి ఆత్మవిశ్వాసం ఎక్కువగా ఉంటుంది. ధైర్యం, కోపం, పౌరుషం, అహంభావం కూడా ఉంటాయి. వేణుగోపాల్ అనే వ్యక్తి నరసరావుపేట ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో బి.ఎ. ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. అతనికి ముగ్గురు స్నేహితులు. రామచంద్ర, కోటేశ్వరరావు, హరిబాబు. వీళ్ళందరిలో వేణుగోపాల్ చాలా ధైర్యంగా ఉండేవాడు. ప్రతి విషయంలోనూ, ప్రతివాళ్ళతో పందాలు కాసేవాడు. అది క్రికెట్ కావచ్చు, రాజకీయాలు కావచ్చు మరేదైనా కావచ్చు. ఎన్నికల్లో క్లాస్ లీడర్గా ఎన్నికయ్యాడు. ప్రతివాళ్ళతో విరుద్ధమైన వక్రసంభాషణ, నాకు తెలియని విషయం ఏమీ లేదు అనే అహంభావం కలిగి ఉండేవాడు. అతని జాతకంలో రవిమహర్దశ నడుస్తుంది, లగ్నం సింహలగ్నం. పైగా రవి ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఓ రోజు మాటల్లో స్మశానాలలో దెయ్యాలుంటాయని చెప్పారు. దెయ్యాలు, భూతాలు ఏమీ ఉండవు, మీరంతా పిరికి సన్నాసులు అన్నాడు వేణుగోపాల్. సరే స్మశానంలోకి వెళ్లి రాత్రిపూట ఒక ఎముక తీసుకు రారా చూద్దాము అన్నాడు కోటేశ్వరరావు. సరేనన్నాడు వేణుగోపాల్. రామచంద్రరావు అనే స్నేహితుడు నువ్వు అమావాస్య నాడు 12 గంటలకు స్మశానంలోకి వెళ్ళి అక్కడ ఏదైనా ఎముక చిన్నదైనా, పెద్దదైనా నువ్వు తీసుకురావాలి. అలా తీసుకువస్తే నీకు నెలరోజుల పాటు టిఫిన్, సినిమాలు ఫ్రీ, ఆ డబ్బులన్నీ మేమే పెట్టుకుంటాము. నువ్వు తీసుకురాకపోతే మా ముగ్గురికి టిఫిన్, సినిమాలు నీ డబ్బులతో ఖర్చుపెట్టాలి. సరే అన్నాడు వేణుగోపాల్. అమావాస్య రానేవచ్చింది. వీళ్ళు ముగ్గురు స్మశానానికి దగ్గరగా సినిమాహాలు దగ్గర ఉన్నారు. వేణుగోపాల్ ఒక్కడే 11 గంటలకు బయలుదేరి స్మశానంవైపు వెళ్తున్నాడు. స్మశానంలో ప్రవేశించాడు. ఎముకల కోసం వెతుకుతున్నాడు, టార్చిలైట్ ఉపయోగించకూడదని షరతు. అందుచేత ఎముకల కోసం జాగ్రత్తగా గాలిస్తున్నాడు. కొంచెం దూరంగా ఆరిపోతున్న చితిమంట కనబడింది. ఆ రోజే ఎవరినో దహనం చేసినట్టున్నారు. అక్కడ ఏమైనా ఎముకలు దొరుకుతాయన్న ఉద్దేశ్యంతో ఆ చితిమంటల దగ్గరకు వెళ్ళాడు. ఆ చితిమంటల దగ్గర నాలుగైదు ఎముకలు పడి ఉన్నాయి. తెల్లగా ఉండడంతో దగ్గరగా చూసి ఇవి ఎముకలే అని నిర్ధారించుకున్నాడు. కుడిచేత్తో ఎముకని పట్టుకున్నాడు. వెంటనే ఒక ఆకారం వెనుక కాలు పట్టుకుని లాగింది. వామ్మో దెయ్యం అని కేకపెట్టి స్పృహతప్పి పడిపోయాడు వేణుగోపాల్. వీడు ఎంతకీ రాకపోవడంతో వీళ్ళు ముగ్గురు పరిచయమున్న ఎస్.ఐ. గారికి విషయమంతా చెప్పారు. చక్కగా చదువుకోకుండా మీకెందుకురా ఈ పనులు అని విసుక్కున్నాడు ఎస్.ఐ. రామక్రిష్ణ. వెంటనే ఇద్దరు కానిస్టేబుల్స్ని పంపించి, ఆ స్మశానంలో చూసి రమ్మన్నాడు. కానిస్టేబుల్స్తో పాటు వేణుగోపాల్ మిత్రులు కూడా భయపడుతూ స్మశానంలోకి అడుగుపెట్టారు. ఓ సమాధి దగ్గర స్పృహతప్పి పడిపోయిన వేణుగోపాల్ని చూశారు. కానిస్టేబుల్స్ టార్చిలైట్ వేణుగోపాల్ మొహానికి వేసి చూసారు. స్పృహ తప్పాడని గ్రహించారు. హాస్పటల్కి తరలించారు. రెండు రోజుల తరువాత వేణుగోపాల్ మామూలు మనిషి అయ్యాడు. స్మశానంలో జరిగిందంతా చెప్పాడు. “దెయ్యం కాలు పట్టుకుని కొరికిందని చెప్పాడు”. ఆ మాట విన్న డాక్టర్ గారు సరే ఎక్కడ కొరికిందో చూద్దామని

పరీక్షించాడు. ఆయన అనుభవం ఉన్న డాక్టర్. కాలు వెనుక వైపు ఉన్న గాట్లు పరిశీలించి కుక్క కరిచిందని చెప్పాడు. డాక్టర్ గారు కాటికాపరిని పిలిపించి ఎంక్వైరీ చేశారు. కాటికాపరి స్పష్టంగా చెప్పాడు ఈ అబ్బాయి చితిమంటల దగ్గరకి వెళ్తున్నప్పుడు నేను చూశాను, ఈ సమయంలో స్మశానికి ఎవరొచ్చారని నేను గమనిస్తున్నాను, ఇంతలో కుక్క రావడం, కాలు పట్టుకుని కరవడం, వెంటనే ఇతను కేకపెట్టి పడిపోవడం చూసానని చెప్పాడు. కుక్క కాటుకి ఇవ్వాల్సిన ఇంజక్షన్స్ ఇచ్చారు. బొడ్డు చుట్టు మొత్తం 32 ఇంజక్షన్స్ పూర్తయ్యాయి.

**సాహసం సర్వవేళల శ్రేయస్కరం కాదు నాయన !**

శంభోమహాదేవ

## కేతు గ్రహము (ఛాయా గ్రహము) అర్ధప్రహార ఉపగ్రహం ప్రతికూలంగా ఉంటే వచ్చే ఫలితాలు

చాలా కాలం క్రితం మా గురువుగారి దగ్గరకు సూర్యనారాయణ మూర్తి – దమయంతి అనే దంపతులు వచ్చారు. దంపతులకు ఓ కుమారుడు, కుమార్తె ఉన్నారు. అబ్బాయి పేరు రామ్‌మోహన్‌రావు, అమ్మాయి పేరు లీలావతి. తండ్రి ద్వారా సంప్రాప్తమైన డబ్బులతో ఐదు ఎకరాల మామిడి తోటను కొనుక్కున్నాడు. పిల్లవాడు రామ్‌మోహన్ బి.ఎ. పాసై ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రభుత్వ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తున్నాడు. అమ్మాయి 7వ తరగతి చదువుతుంది. అబ్బాయి పెళ్ళి గురించి, ఉద్యోగం గురించి అడుగుదామని మా గురువు గారి దగ్గరకు వచ్చారు. సూర్యనారాయణ మూర్తిగారు. గురువుగారు జాతకం వేయమన్నారు. జాతకం నేనే వేసి ఇచ్చాను. అప్పట్లో జాతకం వేయడానికి ఒక్క రూపాయి. పూర్తి జాతకం వ్రాయడానికి రెండు రూపాయలు దక్షిణగా ఇచ్చేవారు. మా గురువు గారు జాతకం పరిశీలించి ప్రస్తుతం నడుస్తున్న కేతు దశ బాగాలేదు, అర్ధప్రహార అనే ఉపగ్రహం వల్ల ఇబ్బందులు వస్తాయి, ప్రతిరోజూ ఇంట్లో రుద్రాభిషేకం చేయండి, పిల్లవాడికి ఆ తీర్థం ఇవ్వండి. ఓ నాలుగు నెలలు గడిచిన తరువాత పెళ్ళి గురించి ఆలోచిద్దామని చెప్పారు. ప్రశాంతంగా సాగిపోతున్న వాళ్ళ కుటుంబంలో సమస్యలు మొదలయ్యాయి. అర్ధరాత్రి 12 గంటలు కాగానే పూజగదిలో గంటలు వాయిస్తున్న శబ్దం వినబడింది. రెండు రోజులు పట్టించుకోలేదు. మూడవ రోజు గంటల శబ్దం పెరిగింది. ఏమిటా ఇది అని పూజగదిలోకి వెళ్తే అక్కడ ఎవరూ లేరు. మళ్ళీ మరుసటి రోజు షరామామూలే. అర్ధరాత్రి 12 గంటలకు గంటలు మోగాయి. ఇంట్లో అందరూ కలిసి ఓ నిర్ణయానికి వచ్చి, పూజగది ప్రక్కన వంట గదికి తలుపు వేసి, గడి బిగించి, తాళం వేశారు. అర్ధరాత్రి 12 గంటలు ఎప్పుడు అవుతుందా అని ఎదురుచూస్తున్నారు. 12 గంటలు అయ్యింది. వేసిన తలుపులు బలంగా వచ్చి రామ్‌మోహన్ ముఖం మీద కొట్టింది. ఆ తలుపుల దెబ్బతో మొహం పగిలి కిందపడ్డాడు రామ్‌మోహన్. గంటలు గణగణమని మోగుతూనే ఉన్నాయి. రామ్‌మోహన్‌ను అందరూ కలిసి మంచంమీద పడుకోబెట్టి ముఖాన నీళ్ళు చల్లితే మెల్లగా లేచాడు. మరుసటి రోజు నుండి రామ్‌మోహన్ ప్రవర్తనలో మార్పు వచ్చింది. ఎలాంటి అలవాట్లు లేనివాడు సిగరెట్లు కాలుస్తున్నాడు. తనలో తానే నవ్వుకుంటున్నాడు, మాట్లాడుకుంటున్నాడు. స్మశానంలో పడుకోవడం – అక్కడే స్నానం– అక్కడే తెచ్చుకున్నది తినేవాడు. అందరూ భయపడుతున్నారు, బాధపడుతున్నారు, ఏడుస్తున్నారు. డాక్టర్లు ఏ రోగం లేదని చెప్పారు. గంటలు మాత్రం ఆగలేదు. మోగుతూనే ఉన్నాయి.

రామ్‌మోహన్ అంతకుముందే ఎ.పి.పి.ఎస్.సి. ప్రిలిమినరీ పాస్ అయ్యాడు. ఫైనల్ ఎగ్జామినేషన్‌కు హాల్‌టికెట్ వచ్చింది. అప్పటికే ఊరంతా రామ్‌మోహన్‌కి పిచ్చిపట్టిందని తెలిసిపోయింది. అయితే రామ్‌మోహన్ ఫైనల్ ఎగ్జామినేషన్ వ్రాసి, మంచి మార్కులతో పాస్ అయ్యాడు. అందరికీ ఆశ్చర్యం కలిగింది. ఇంతలో మా గురువుగారు సంచారం ముగించుకుని వచ్చారు. ఈలోపు సూర్యనారాయణమూర్తిగారు చాలామంది సిద్ధాంతులను, పండితులను, భూతవైద్యులను, మంత్ర శాస్త్రవేత్తలను కలిశారు. తరుణోపాయం లభించలేదు. రామ్‌మోహన్‌లో ఏ మార్పు లేదు. ఏ మంత్రాలూ పనిచేయలేదు. ఫైనల్స్ పాస్ అయిన రామ్‌మోహన్‌కు ఇంటర్వ్యూ కాల్‌లెటర్ వచ్చింది. బిచ్చగాడి మాదిరిగా ఇంటర్వ్యూకి వెళ్ళాడు. ఇంటర్వ్యూ చేస్తున్న ఆఫీసర్స్ ఇతడిని చూసి ఆశ్చర్యపోయారు. రామ్‌మోహన్ నువ్విక్కడికి రావడానికి ఎన్నిమెట్లు ఎక్కివచ్చావు ? అని అడిగారు. రామ్‌మోహన్ 36 మెట్లు అని చెప్పాడు. వాళ్ళు ఆశ్చర్యపోయారు. గంటకు పైగా ఇంటర్వ్యూ చేశారు, అనేక ప్రశ్నలు అడిగారు. అన్నింటికి ఇంగ్లీష్‌లో అద్భుతమైన సమాధానాలు ఇచ్చాడు. సూర్యనారాయణమూర్తిగారు మా గురువుగారి దగ్గరకు వచ్చి జరిగిన కథంతా వివరంగా చెప్పారు. మా గురువుగారు అంతా విన్నారు. నన్ను పిలిచి రామ్‌మోహన్ జాతకంలో విదశలు ఏం నడుస్తున్నాయో వ్రాయి అన్నారు. విదశలు ఎందుకండీ గురువుగారు అన్నాను, ముందు చెప్పింది చెయ్యిరా అని విసుక్కున్నారు. విదశలు వ్రాసి ఇచ్చాను, గురువుగారు పరిశీలించారు. రేపు మీ ఇంటికి వస్తాను, ఈ సమస్య ఏమిటో తేల్చివేద్దాము అన్నారు గురువుగారు. సూర్యనారాయణమూర్తిగారు గురువుగారికి నమస్కారం చేసి సంతోషంగా ఇంటికి వెళ్ళారు. మరుసటి రోజు గురువుగారు వాళ్ళింటికి వెళ్ళి పూజగది ముందు ముగ్గుతో చక్రబంధం వేశారు. రామ్‌మోహన్‌ని తీసుకురమ్మని చెప్పారు. ఎవరి బలవంతం లేకుండానే రామ్‌మోహన్ వచ్చి చక్రబంధంలో కూర్చున్నాడు. భయంగానీ, కంగారుకానీ ఏమీలేకుండా దర్జాగా కూర్చున్నాడు. గురువుగారు మంత్రాలు చదివి చేతిలో ఉన్న రుద్రాక్ష మాల పట్టుకుని నువ్వు ఎవరు ? నీకు ఏం కావాలి ? నువ్వు ఎక్కడి నుండి వచ్చావు ? చెప్పు అని మెల్లిగా అడిగారు. దాంతో రామ్‌మోహన్ నీకన్నా నాకు మంత్రాలు బాగా తెలుసు, నేను వేదం చదువుకున్నాను. నువ్వు నన్నేమీ చేయలేవు, సరే ఇంతకి నువ్వు ఏం చేయాలనుకుంటున్నావు ? ఈ శరీరంలో ఉండి నా కోరికలన్నీ తీర్చుకుని, స్మశానంలో చితి పేర్చుకుని ఈ శరీరంతో సహా దగ్ధమైపోతాను. రామ్‌మోహన్‌ను చంపేసిన తరువాత ఈ దేహాన్ని వదులుతాను. నన్ను ఆపడం నీ తరంకాదు. నీ మెడలో శివలింగం ఉంది కాబట్టి గౌరవంతో ఈ విషయాలైనా చెప్పాను అని అన్నాడు. గురువుగారు చాలాసేపు ఆలోచన చేసి సూర్యనారాయణమూర్తిగారికి చెప్పారు. ఇది మామూలు పిశాచి కాదు, చాలా శక్తివంతమైనది, రేపు మీ అబ్బాయిని తీసుకుని మా ఇంటికి 10 గంటలకు రండి అని చెప్పారు. మా గురువుగారు నాగబంధం అనే ఎర్రని పొడితో చక్రబంధం వేశారు. రామ్‌మోహన్‌ను తీసుకుని వాళ్ళింటిల్లిపాది వచ్చారు. ఏ జంకూబొంకూ లేకుండా రామ్‌మోహన్ చక్రబంధంలో కూర్చున్నాడు. నిన్న చెప్పానుగా అంతా మళ్ళీ ఏమిటి ? నేను ఈ శరీరాన్ని వదలను, నువ్వు నన్నేమీ చేయలేవు, ఎందుకొచ్చిన అనవసరపు శ్రమ అన్నాడు నిర్లక్ష్యంగా. గురువుగారు ఐదు నిమిషాలు జపించి పడమటి గదిలో ఉన్న వీరభద్ర ఖడ్గం తెచ్చి రామ్‌మోహన్ నెత్తిన పెట్టారు. అంతే రామ్‌మోహన్ గడగడలాడిపోయాడు. ఒళ్ళంతా చెమటలు పడుతున్నాయి. అంతకు ముందున్న ధైర్యం, నిర్లక్ష్యం మొత్తం పోయాయి. అయ్యా నాకు ఒళ్ళంతా మంటలు ఈ బాధ నేను భరించలేను, నన్ను ఏమీ చేయవద్దు అని గురువుగారి పాదాలు పట్టుకుని ఏడుస్తున్నాడు. ఇప్పటికైనా చెబుతావా ? నా మాట వింటావా ? లేదా ? చెప్పు అని గట్టిగా అన్నారు. అయ్యా ముందు కత్తి తీయండి, అన్నీ చెబుతాను, మొత్తం చెబుతాను నా మాట నమ్మండి అన్నాడు. గురువు

గారు కత్తి పక్కనపెట్టి చెప్పు అన్నారు. నా పేరు రామశర్మ. నేను చదువులో మెరిట్ స్టూడెంట్ని. కలెక్టర్ కావాలని కష్టపడి చదువుకుంటున్నాను. నేను బ్రాహ్మణ కుటుంబంలో జన్మించాను. బ్రాహ్మణ క్రతువులు నాకు బాగా తెలుసు. నేను కలెక్టర్ అవుతానన్న అసూయతో నా స్నేహితులు ఐదుగురు నన్ను చంపి, మామిడితోటలో పాతిపెట్టారు. ఆ తోట సూర్యనారాయణమూర్తి గారు కొన్నారు, అందుకే ఇలా చేశాను. ఆ మామిడితోటలో నా శవం ఉంది. తవ్వి ఎముకలను గంగానదిలో కలపాలి, నా పేరు మీద గయలో పిండం పెట్టండి చాలు, నా ఆత్మ శాంతిస్తుంది. నేను ఈ శరీరాన్ని వదిలిపెట్టి వెళ్ళిపోతాను. నువ్వు రామ్మోహన్నే ఎందుకు ఆవహించావు అని అడిగారు గురువుగారు. ఇతని జాతకంలో గ్రహగతులు బలహీనంగా ఉన్నాయి. పాపగ్రహమైనటువంటి కేతువు, ఆత్మలను ఆకర్షించే అర్ధప్రహార ఉపగ్రహము వ్యతిరేకంగా ఉన్నాయి కనుక ఇతడిని ఆవహించడానికి నాకు అవకాశం లభించింది. నాకు తర్పణాలు ఇవ్వాలన్నా, తిలోదకాలు ఇవ్వాలన్నా, గంగానదిలో నా ఎముకలు కలపాలన్నా, గయలో పిండం పెట్టాలన్నా సగోత్రికులు మాత్రమే చేయాలి. వీళ్ళది భరద్వాజ గోత్రం, నాదీ భరద్వాజ గోత్రమే, అందుకనే రామ్మోహన్ని పట్టాను. మాది నెల్లూరు దగ్గర జొన్నవాడ. మా నాన్న కృష్ణమూర్తి, అమ్మ సావిత్రమ్మ, నేను ఒక్కడినే వాళ్ళకు సంతానం. ఇంకొక ముఖ్య విషయం నేను గుంటూరు హిందూ కాలేజీలో చదివాను. ఏ–సెక్షన్ విద్యార్థినిని, రూల్ నెంబర్ 38. గుంటూరు ఎ.టి అగ్రహారంలో బోసు బొమ్మ దగ్గర గది అద్దెకు తీసుకుని చదువుకున్నాను. కావాలంటే మీరు అన్నీ కనుక్కోండి. నన్ను చంపిన ఐదుగురు స్నేహితులు కారు యాక్సిడెంట్ అయ్యి కావలి దగ్గర 1978 అక్టోబర్ 14న మరణించారు. వాళ్ళకు యాక్సిడెంట్ అయ్యి చనిపోయే విధంగా చేసింది నేనే. ఇప్పుడు చెప్పండి ధర్మం నా వైపు ఉందా ? లేదా ? నేను అడిగింది చేస్తారా ? చెయ్యరా ? తప్పకుండా చేయిస్తాను అన్నారు గురువు గారు. గురువుగారి సలహా మేరకు అన్ని కార్యక్రమాలు పూర్తిచేసారు. మామిడితోటలో మనిషి అస్తిపంజరం కూడా దొరికింది. గురువుగారు ఇంకా ఏ భయంలేదని చెప్పారు. చేతికి రక్షాబంధం కట్టారు. రామ్మోహన్ ఎపిపిఎస్సి ఇంటర్వ్యూలో కూడా మంచి మార్కులు సాధించాడు. సబ్–కలెక్టర్ ఉద్యోగం వచ్చింది. మన మహర్షులు వాళ్ళ తపోశక్తి దారపోసి అందించినటువంటి జ్యోతిష్య శాస్త్రం, మంత్ర శాస్త్రం, ఆధ్యాత్మిక సాంప్రదాయాలు, ఆచారాలు తెలియజేశారు. వీటిని ఆచరించి అందరూ మంచి ప్రయోజనాలు పొందాలని పరమేశ్వరుడి ఆశీస్సులు అందరికీ లభించాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను.

## వీరభద్ర ఖడ్గము - మహాత్యము

ఒక్కొక్క వంశానికి, ఇంటికి కులదైవం ఉంటాడు. కొంతమందికి గణపతి కులదైవం, కొంతమందికి వేంకటేశ్వర స్వామి కులదైవం, కొంతమందికి శివుడు కులదైవం, కొంతమందికి నరసింహస్వామి కులదైవం, కొంతమందికి శ్రీరామచంద్రుడు కులదైవం, కొంతమందికి కనకదుర్గాంబ కులదైవం అలాగే కొన్ని వంశాలకు కులదైవం భద్రకాళి సమేత వీరభద్ర స్వామి. ముఖ్యంగా పండితారాజ్యులకు, ఆరాధ్యులకు, నియోగి లింగధారులకు, శివార్చకులకు వీరభద్రస్వామి కులదైవం. వీరభద్రస్వామిని ఆరాధించి, వీరభద్ర ఖడ్గాన్ని పూజిస్తుంటారు. ఇది చాలా విశిష్టమైనటువంటి, కఠినమైనటువంటి నియమాలతో కూడిన పూజ. ఈ ఖడ్గం వంశపారంపర్యంగా వస్తుంది. వీరభద్ర పళ్ళెం పెట్టడం కూడా వంశపారంపర్యంగా వచ్చే ఆచారం. వీరభద్రుడికి పెట్టకుండా ఆరాధ్యులు (బ్రాహ్మణులలో ఒక తెగ) ఏ పనీ చేయరు. ఈ వీరభద్ర ఖడ్గం పడమటి గదిలో ఉంటుంది. ముఖ్యమైనటువంటి సందర్భాలలో ఈ ఖడ్గాన్ని పూజించి, ఉపయోగిస్తారు. ములుగు వారి కులదైవం కూడా వీరభద్రుడే.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

శంభోమహాదేవ

# అంత్యక్రియలు - కేతుగ్రహ నియంత్రణ ప్రభావము

**ప్రాణినాం నిత్యం సన్నిహితో మృత్యు:**
**రుద్ర పిండ సముత్పన్నా:**
**రుద్ర భూమౌ లయంగతా:**

రుద్ర పిండమునందు పుట్టిన మానవుడు రుద్ర భూమియందే లయమగుచున్నాడు. మానవునికే గాక సమస్త జీవరాశికి తప్పనిదీ మృత్యువు. వారివారి పురాకృత విశేషముచేత, స్థాన బలిమిచేత అండదండలు, రక్షణ ఏర్పడును, తల్లిదండ్రులు, హితులు, పురోహితులు, స్నేహితులు, భార్య, సంతానము, జీవునికి సంబంధించిన వారు వానిని అనుసరించియే ఉండెదరు. అత్యున్నత అధికారములోనున్నవానికీ, రాజు లేక చక్రవర్తికి, మంత్రికి అనేకమంది రక్షణ వలయముగా ఏర్పడి సర్వకాల సర్వావస్థలయందు అట్టి ఉన్నతపదవిలోనున్న జీవుడిని అనుసరించియే ఉండెదరు. వాని రక్షణ కొరకు దివారాత్రములు అనేక కష్టములకోర్చి పహారాకాయుచుండెదరు. అత్యున్నత శ్రేణి రక్షణ వలయము లేక రక్షణాధికారులు కొందరి జీవుల స్థితిని అనుసరించి, పదవిని అనుసరించి అట్టి రక్షణ సాన్నిహిత్యము ఏర్పడును. వీరందరికంటే ఎక్కువగా ఏమాత్రము ఏమరుపాటు లేక పదవులతో నిమిత్తము లేక సమస్త జీవకోటిని వెన్నాడి ఉండేది మృత్యువు. ఆరాధిస్తే దైవం కనికరించి వెన్నాడుతూ.... ఉండవచ్చు ప్రేమతో భార్యబిడ్డలు, స్నేహితులు వెన్నాడి ఉండవచ్చు. ఉన్నతపదవి, స్థితిని అనుసరించి రక్షణభటులు నిత్యం వెన్నాడియే ఉండెదరు. కాని ఆరాధనతో సంబంధములేక, పిలిచినా పిలవకపోయినా జీవుని కనిపెట్టుకొని ఉండేది ఎల్లప్పుడు మృత్యువు ఒక్కటే. ఈ ప్రామాణికం జలచర, ఖేచర, భూచర ప్రాణులకు వర్తించును.

మానవుడు తన ఆశయ సిద్ధికోసం అనేక త్యాగాలు చేయవచ్చు. విద్య, ఉద్యోగం, వివాహం, సంసారబంధం మహోపద్రవములు తప్పించుకొనవచ్చు లేక భగవత్ సంప్రాప్తితమైన శక్తితో తప్పుకొనవచ్చు. తనకు ఇష్టం కాని ప్రదేశములు వెళ్ళుట వర్జించవచ్చు. దేశ దేశములయందు బహువిధములైన ప్రకృతి రమణీయ ప్రదేశములను చూచుట, వెళ్ళుట, సంచరించుట వర్జించవచ్చు. స్మశానమునందు జీవునకు నిర్వర్తింపబడు కర్మలనే అపకర్మలని, అంత్యక్రియలని అందురు. పాంచభౌతిక దేహమును వీడిన జీవునకు నిర్వర్తించు సమస్త కర్మలను అపకర్మలని, అంత్యక్రియలని అందురు. మరణించిన తదుపరి మృతశరీరముపై గ్రహప్రభావము కలిగివుండు గ్రహము కేతువు. మరణించిన తదుపరి కూడా కేతుగ్రహ నియంత్రణ ప్రభావ పరిధి సుస్పష్టము. మరుజన్మ ఏర్పడు వరకూ కేతుగ్రహ నియంత్రణ ప్రభావము జీవునకు తప్పదు.

అంత్యక్రియలపై – మృతశరీరముపై నియంత్రణ కలిగిన కేతుగ్రహ ప్రభావము అసమాన్యము. అంత్యక్రియలు విధివిధానమును జన్మలగ్న, చంద్ర లగ్నవశాత్ కేతువు తానున్న స్థానముననుసరించి సమస్త కర్మలను స్వతంత్రించి నియంత్రించగలడు. 1. ఉత్తమ అంత్యక్రియలు, 2. మహోత్తమ అంత్యక్రియలు, 3. చక్రవర్తి సమాన అంత్యక్రియలు,

4. సాధారణ అంత్యక్రియలు, 5. మధ్యమ అంత్యక్రియలు, 6. అధమాధమ అంత్యక్రియలు, 7. అనాధ ప్రేత సంస్కారము వీటిలో జీవునకు ఏది ప్రాప్తించవలెనో నిర్ణయించునది కేతువు మాత్రమే.

మరణించిన తదుపరి సూర్యాస్తమయములోపు (అదేరోజు) అంత్యక్రియలు జరుగుట, సాధికారము గలిగినవాడు చితికి నిప్పంటించుట, మరణించిన తదుపరి రెండు లేక మూడు రోజులకు అంత్యక్రియలు జరుగుట, బంధుమిత్ర సన్నిహిత పరివారములు అంత్యక్రియలకు హాజరగుట. తుదిశ్వాస విడుచు సమయమందు ఆప్తులు ప్రక్కనుండుట, మరణించిన తదుపరి శవమును మోయుటకు నలుగురు వాహకులు లేకపోవుట, మరణానంతరము దేహము ముక్కచెక్కలగుట (పోస్ట్‌మార్టం), శవమును మోయుటకు ముగ్గురు లభించుట, ఎత్తు తక్కువ గలిగి భూప్రమాణమునకు కొద్దిపాటి ఎత్తు గలిగిన బండిపై మృత శరీరమును (ఒక్కడే లాగుకొని వెళ్ళుట) తరలించుట, ఎవ్వరునూ లేక సామూహిక శవదహన సంస్కారము (ఖననము అని అర్థము.) అయినవారు, ఆప్తులు ఒక్కరును లేక పరదేశమునందు, లేక అన్యదేశమునందు అపరిచితులు అంత్యక్రియలు చేయుట, హంసతూలికా తల్పమును మరిపించు శయన భోగము దివ్య భగవంతులలో నానావిధ పరిమళగంధసౌందర్య అలంకారప్రియత్వ ముద్దీప్త మొనరించెడి లేపనములతో భోగము పొందిన శరీరము, తీక్షణమైన సూర్యకాంతిని ఏ రోజైనను భరింపని శరీరము, బహువిధ అలంకార నిత్యనూతన వస్త్రములు, అధునాతన అలంకార సహిత వస్త్రములు, నవరత్నముల కన్నా మిక్కిలి విలువైన హారములను, సువర్ణాభరణ అలంకారములు, అప్సరసలను తలదన్ను రమణీమణులతో, మల్లెపూలను మించిన మిక్కిలి సుకుమారమైన వారి హస్తములతో, నానావిధ ఆభరణములు ధరింప నొప్పిన శరీరము, అట్టి శరీరమును కలిగిన చక్రవర్తి సమానమైన భోగవిలాసుడైన జీవుడు స్వప్నములో సహితము సందర్శించని ఘోరారణ్యములో, నిర్జన ప్రదేశములో, కొండ్రాళ్ళు, బండ్రాళ్ళతో నొప్పెడు ప్రాంతమునందు, కత్తుల కంటే మిక్కిలి పదునైన కర్కశమైన ముండ్ల కంపలపై, భోగవంతమైన ఈ శరీరము మిక్కిలి దయనీయ స్థితిలో కడుదీనముగా కరకు రాబందుల కర్కశకూతలతో నొప్పు స్థితి నిశ్చయంగా సంప్రాప్తమగుచున్నది. చండ్ర సమిధలతో చెవులను కాల్చున్నట్టి ఇట్టి విషయములు నిజమయే తీరవలెను. వాస్తవంలో సరితూగుచున్నది. కేతుగ్రహ అధీకృత నియంత్రణా సరళిని మానవుడు తప్పించుకొనజాలడు.

ఇష్టాఇష్టములతో సంబంధము లేక జీవుడు రుద్రభూమికి చేరక తప్పదు. రుద్రభూమికి చేరు జీవుని యాత్రయే అంతిమయాత్ర. పాంచభౌతిక దేహానంతరము మృత శరీరముపై కేతుగ్రహమునకు మాత్రమే నియంత్రణ కలదు. జీవుడు బొందిలో నుండి పోయిన తదుపరి వాని పాంచభౌతిక దేహమునకు జరుగు సమస్త ఉత్తర క్రియలు, ప్రేత కర్మలు సమస్తము కేతుగ్రహ అధీనమే. వాని అంత్యక్రియలు ఏ విధముగా జరుగునో కేతుగ్రహ నియంత్రణా స్థితిని అనుసరించి ఉండును. మోక్షకారకుడైన కేతుగ్రహ నియంత్రణ చక్రవర్తికైననూ మరణించిన పిదప కేతుగ్రహ విస్తృత నియంత్రణా పరిధి తిరుగులేనిది.

**అత్యుత్తమ అంత్యక్రియలు :** శాస్త్రోక్తముగా జరుగు ప్రేత కర్మలు – ధనిష్ఠ పంచకములలో మృతి, ద్విపాది, త్రిపాది, చతుష్పాది నక్షత్రములయందు మరణము శుక్రవారం స్త్రీ అంత్యక్రియలు కేతుగ్రహ అధీనములు, కేతువు తన స్థితిని అనుసరించి జాతకులకు అంత్యక్రియల యోగముల స్థాయిని కేతుగ్రహము కల్పించవచ్చును.

**అత్యున్నత అంత్యక్రియలు :** జన్మలగ్నవశాత్, చంద్రలగ్నవశాత్ కేతుగ్రహ అనుగ్రహ సంపన్నుడైన ఓ జీవుడా, నీవు మృతి చెందియూ జీవించినవాడవే. అత్యున్నతస్థాయిలో నీ అంత్యక్రియలు నీవు గడిపిన జీవితమునకు తగినట్లుగానే యున్నవి.

పాంచభౌతిక దేహము ఉంచిన పచ్చుబద్దీలతో కట్టిన పాడెను మోయుటకు అత్యున్నతస్థాయి అధికారులు వేచియుండిరి. మహోన్నత శరీరము ఉంచిన పాడెను పుష్ప వర్షములు కురియుచున్నవి. పాంచభౌతిక దేహముపై నానా విధములైన పుష్పహారములు తొలగించిన వెనువెంటనే నీ మృతశరీరమున తిరిగి రంగురంగుల పుష్పహారములతో నిండిపోవుచున్నవి. తొలగించిన పుష్పహారములు గుట్టలుగుట్టలుగా పడి పూలపర్వతమువలె గోచరించుచున్నది. ఆప్తులు, బంధువులు, స్నేహితులు సాధికారము కలిగిన కుమారులు సమస్త బంధువర్గము, అశేష జనులు నీకై మిక్కిలి విలపించుచుండిరి. దిక్కులు పిక్కటిల్లుచున్నవి. జనుల రోదనవేదనలతో భూమ్యాకాశములు ఏకమగుచున్నవి. నాలుగు తెరంగుల జనసంద్రము నీ పాంచభౌతిక దేహమును దగ్గరగా చూచుటకై పరుగులెత్తుచుండిరి, త్రొక్కిడి పడుచుండిరి. స్త్రీ, పురుష వయో–వృద్ధ భేదము లేక అందరును నీకై విలపించుచుండిరి. చంకలోనున్న బిడ్డల ఆక్రందనలకన్నా తల్లి ఆక్రందనలు అధికమైన బిడ్డలు బిక్కమోముతో ఆశ్చర్యముతో స్థాణువులైరి. దేశజన ప్రవాహకడలి హాహాకారములు విషణ్ణ ఘోష – ప్రస్తుతి నినాదములు దశదిశలా వాద్య, వేదన ధ్వనులతో నిండినవి.

ఋగ్యజుసామవేదనాదములను విధి విధిజ్ఞుల ఉచ్ఛస్వరాలతో, జనరోదన మిళితమై వినిపించుచున్నవి. సాయుధులైన సైనికులు తమ ఆయుధములను అధోముఖము త్రిప్పియుంచిరి. అధికారచిహ్నముల స్థానములో సైన్యాధికారులు నీలివర్ణము గల్గిన విషాదకేతనములు ధరించిరి. శిరోభాగము నలంకరించిన అధికార కిరీటములుదించి చేతబట్టిరి. వివిధ దేశాధినేతలు విపుల విషాదముగా చేతులు ముడిచి ఖిన్నులై నీ మృత శరీరము చెంత వరుసలలో నిలుపరించిరి. సైనికుల ఆయుధములు ఆకాశములో గర్జించెను.

వేదనాదములు మిన్ను ముట్టినవి. జనోద్వేగము పొంగి పొరలుచుండె. చందన గురుఖండ క్షామపనసకస్తూరికాకుంకుమ, ఘృతతైలాదులతో ఘనముగానే మృత శరీరము నొప్పె. కర్మసాక్షి సాక్ష్యముగా సాధికారము కలిగిన నీ కుమారుడు అగ్నిని చేతబట్టే ముమ్మారు శాస్త్రబద్ధముగా శరీరమునుంచిన కట్టెల మండపమును చుట్టివచ్చె. కుండ క్రిందబడి భళ్ళున శబ్దము చేయ, సైనికుల ఆయుధ గర్జనలు ఆకసమున ముమ్మారు గర్జించె. పాంచభౌతిక

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

దేహ శిరోభాగమున సాధికారియైన కుమారుడు అగ్నిని అంటించె. వేదనాదములు, రోదనాధ్వనులు భూమ్యాకాశముల నిండెను. పొగ దశదిశల వ్యాపించె. చేతన, భూతనములు స్తంభించె విషాదమావరించె. అగ్నిజ్వాలలు ఆకాశమున కెగిసి పడగా, సర్వత్రా మృతుని కీర్తిజ్వాలలకు మిగుల నభిమానపడి నాదిత్యుడు పశ్చిమాద్రికి గ్రుంకె. జనతరంగ విషాదఘోష దశదిశల పాయలైపారె. కన్నీటితో పుడమి తడిసె. దశదిశలు వ్యాపించిన పొగలతో దిక్కులు ఏకమయ్యే. నింగికెగిసి పడుచున్న అగ్నికీలలు మృతుని కీర్తిస్థాయిని మించినవై పశ్చిమమున అస్తమించిన సూర్యుని ఈ అగ్నికీలలు మరపించుచున్నవి. అగ్నిపర్వతములను గర్భమున దాల్చిన సముద్రము నిశ్చలమై, తరంగరహితమై గంభీరమై నొప్పువిధంబున అశేష జనవాహిని దశదిశలాఖిన్నులై శిరములు దించి, అశ్రువులు భూపతనము చెందుచుండా, కాళ్ళుపట్టుదప్పి తూలుడుపాటు నడకలతో జనులు తిరోగములగుచుండిరి. రమణీమణుల రోదనలు పాషండ మనస్కుల సహితముగా కదలింపచేయుచున్నవి. ఓ జీవుడా నీవు మృతి చెందియూ జీవించినవాడివే ఈ అంత్యక్రియా పర్వము అంతిమయాత్ర నీ కీర్తిని మరింత ఉద్దీప్తము చేసినవి. కేతుగ్రహ అనుగ్రహ జీవుడా నీవు ధన్యుడవు, చరితార్థుడవు.

**సాధారణ అంత్యక్రియలు :** శుభనక్షత్రమున పాంచభౌతిక దేహమును విడిచిన ఓ జీవుడా, కేతుగ్రహ అనుగ్రహ సంప్రాప్తము నీ గ్రహస్థితి ననుసరించియే నడుచుచున్నది. అంత్యకాలమునందు ఆత్మీయులు నిన్ను వెన్నంటి యుండిరి. పరుల సహకారము లేక నీ కుమారులే పాంచభౌతిక దేహమును స్మశానమునకు గొనిపోవుచుండిరి. సాధికారియైన నీ కుమారుడు అగ్నికుండను చేతబట్టి నడుచుచుండె. బంధుకోటి, హిత, సన్నిహిత, మిత్రగణము నీ అంతిమయాత్రకై తరలివచ్చిరి. నిర్మలమైన ఆకాశము, పశ్చిమాద్రికి గ్రుంకని సూర్యుడు నీ పుణ్యఫలమునకు విఘ్నము వాటిల్లకుండా కాపాడుచుండె.

సంసారయాత్రా బంధమును తెంచుకొని పరలోకమునకేగుచున్న జీవుడా నీ అంతిమయాత్రకు జనఘోష, చక్రవర్తులరాక లేకపోయిననూ సామాన్యమైన నీ జీవితస్థితికి మించియే కేతుగ్రహ అనుకూల, అనుగ్రహ స్థితిననుసరించియే శాస్త్రవిహితముగా నీ ఉత్తరక్రియలు జరుగుచున్నవి. అపకర్మలను శ్రద్ధవహించి చేయు నీ కుమారులు అమోఘమైన మంత్రోచ్ఛాటనతో విధివిధానముగా దశదాన, షోడశ మహాదానముల లోపములేక జరుగుతున్న ఉత్తరక్రియలు, నీకు ఊర్ధ్వలోకములను సంప్రాప్తింప చేయగలవులే. తారకాగ్రహమస్తకా మోక్షకారకా కేతుగ్రహాధిపా నీ అనుగ్రహం పొందిన ఆ జీవుడు ధన్యుడు.

**అధమాంత్యక్రియలు :** కేతుగ్రహ విషయోగ సంప్రాప్తితమయిన ఓ జీవుడా, నీ మరణము అంత్యక్రియలు నీ జీవన భోగము తెలిసిన జనులకు, చూపరులకు మిక్కిలి దయనీయ స్థితిగా జాలింగొల్పుచున్నది. స్వయం సముపార్జనచే, పితృ పితామహాది వారసత్వముచే అపర కుబేరుడవై, బహువాహన సౌఖ్యములననుభవించి, గృహములు, భూములు, సువర్ణము, ధన, వజ్ర, వైఢూర్య, వస్తువాహనాదులతో విశేష విద్యావంతులైన నీ కుమారులు విదేశములలో

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

విరాజిల్లుతూ నీకు ఘనకీర్తిని సముపార్జింపజేసితిరే. నీ వంశ ప్రతిష్ఠకు ఆకాశమే హద్దు. ఘనమైన జీవితమును గడిపిన ఓ జీవుడా నేటి నీ దుస్థితి గ్రహ ప్రభావమును ప్రస్ఫుటము చేయుచున్నదే ! నా అన్నవారులేక నిర్జీవుడవై పరుండిన నీ చెంత నీ కుమారులు, భృత్యులు నెవ్వరును కానరారే. పాంచభౌతిక శరీరము నుండి వెలువడుచున్న స్వల్పముగా భయముగొల్పు దుర్వాసన నెవ్వరూ పట్టించుకొనరే. మితిమీరి భోజనము కన్న మిక్కుటముగా అల్పాహార ఉపాహారములు భుజించుచున్న నీ బంధువులు, దాయాదులు, జామాతలు నీ స్థిరచరాస్తుల విషయములు సంగ్రహించు సంగతులు, సంభాషించుచుంటిరి. పరస్పర కలహములతో, స్పర్థలతో వైరముకల్గి నీ ఉత్తరక్రియలు చేయుట మరచినట్లున్నారు. విదేశములలోనున్న నీ కుమారులు ఇంకనూ రాలేదు. హతవిధీ ! వారికి సమాచారము ఇంకనూ చేరలేదని నీ బంధువులు, సన్నిహితులు రహస్యముగా తగ్గు స్వరముతో పరిహాసముగా చర్చించు కొనుచున్నారే? నీ వెదురైనపుడు వినయముతో నక్కియుండి, నీ పాదరక్షలు స్పృశించుటకైననూ సాహసము, చనువూలేని ఒకానొక భృత్యుడు నీ అంత్యక్రియలకు నియమితుడయినాడు. మ్రొక్కుబడిగా స్మశానము బయట వాహనములలో కూర్చుండి నీ బంధువుల ఆదేశానుసారము కాటికాపరితో చేరి ఆ భృత్యుడు నీ అంత్యక్రియలు నిర్వహించుట మిక్కిలి దయనీయము. కొడుకుల కన్నా మిన్నగా నీవు అభిమానించిన నీ జామాతలు (అల్లుళ్ళు) నీ ఉత్తర క్రియలకై శ్రద్ధ వహింపక అంత్యక్రియలకే తిలోదకములిచ్చిరి. కడు దుర్భరమైన ఇట్టి ఘటన నీ ఉత్తర క్రియలలో సంభవించుట విధి బలీయము. తిరుగులేని కేతుగ్రహ నియంత్రణా ప్రభావము ప్రస్ఫుటము, దయనీయము, దు:ఖభరితము. ఆస్తులకై నీ శవముకాడ కలహించుకొను నీ బంధువుల వర్తనము దురదృష్టకర ఘటనము.

జాతకరీత్యా కేతుగ్రహ స్థితి జన్మలగ్నాతే, చంద్రలగ్నాత్ విషయోగంలో ఉన్నప్పుడు ఇట్టి అధమాంత్యక్రియలు సంప్రాప్తించును. మృతశరీరమును స్మశానమునకు తరలించడానికి నలుగురు కరువగుదురు. ఇద్దరైననూ లేక తోపుడుబండిపై నెట్టుకొనిపోవు దుస్థితి, అపరిచితుడు అంత్యక్రియలు చేయుట, పూర్తిగా అగ్నికి ఆహుతి కాని శరీరమును ఆవలికి నెట్టివేయుట, కోట్లు గడించిననూ దశదానములకు పదిరూకలు సహితము వెచ్చించని సంతానము, పన్నెండవరోజు సహితము జీవుని పరలోక యాత్రకు, ఉత్తమలోక ప్రాప్తికి ప్రతిబంధకములయ్యెదరు. ఇంతకన్నా ఘోరమైన, దయనీయమైన దు:ఖభరితమయిన అంత్యక్రియలకు అవయోగంలో నున్న కేతువే కారణమగుచున్నాడు.

**జాతస్యహిధ్రువో మృత్యు: ధ్రువంజన్మ మృతస్యచ ।**

కోరికలు మనసును ఆశ్రయించియుండును గానీ ఆత్మను గాదు. బ్రహ్మజ్ఞానము కలుగని వార్కి మరుజన్మ నిశ్చయము.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

శంభోమహాదేవ

# శనిగ్రహ ఫలితం

దశరథ రామయ్య గారు చాలా పెద్దమనిషి. మంచి భక్తుడు. కోటీశ్వరుడు. 1981వ సంవత్సరంలో ఆయన కాశీ వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో రైలు యాక్సిడెంట్ అయ్యి చాలా మంది చనిపోయారు. ఈయన శవం కానీ, బ్రతికున్నట్లుగా ఆనవాలుకానీ కనిపించలేదు. పోలీసులను గట్టిగా అడిగితే నదిలో పడి చాలా శవాలు కొట్టుకుపోయాయి, అందులో ఈయన కూడా కొట్టుకుపోయి ఉంటాడని డెత్ సర్టిఫికెట్ ఇచ్చేసి, పంపారు. ఇంట్లో వాళ్ళందరూ చాలా బాధపడ్డారు. ఖర్మకాండలు పూర్తిచేశారు. అన్నిరకాల దానాలు ఇచ్చారు. ఈయన పేరు మీద కీ॥శే॥ దశరథ రామయ్యగారి జ్ఞాపకార్థం కట్టించిన అన్నదాన సత్రం అని వ్రాసి ఆయన పేరుమీద సత్రం నడుపుతున్నారు. ఓ రోజు పొద్దున్నే లేచి చనిపోయిన దశరథ రామయ్యగారి అమ్మాయి సదాలక్ష్మీ ఎవరో తలుపు కొడుతుంటే తలుపు తీసింది. తలుపు తీసి చూస్తే ఎదురుగుండా దశరథ రామయ్యగారు నిలబడి ఉన్నాడు. అమ్మో దెయ్యం అని కేకపెట్టి కిందపడిపోయింది. బంధువులు, చుట్టుప్రక్కల వాళ్ళందరూ వచ్చారు. దశరథ రామయ్య గారు సోఫాలో కూర్చున్నారు. అందరికీ ఓ పక్క సంతోషంగా ఉన్నా భయంభయంగా చూస్తున్నారు. దశరథ రామయ్యగారు జరిగిందంతా వివరంగా చెప్పారు, రైలు యాక్సిడెంట్‌లో తలకు దెబ్బ తగిలిందని, మాతాజీ సామాజిక సమితి వారు శవాల గుట్టల్లో పడి ఉన్న నన్ను చూసి ప్రాణంతో ఉన్నాడు బ్రతికిద్దామన్న ఉద్దేశ్యంతో ఓ పెద్ద హాస్పటల్‌లో చేర్పించారు. ఒక సంవత్సరం కోమాలో ఉన్నాను. వారం క్రితమే కోమా నుండి బయటకు వచ్చాను. అదీ జరిగిన సంగతి. నేను కాశీ వెళ్ళబోయే ముందు సూచనల కోసం ములుగు సిద్ధాంతిగారిని కలిశాను, ఆయన నా జాతకం చూసి, ఆయుష్ కారకుడైన శని బలంగా ఉన్నాడు, 85 సం॥రాల వరకు మీకు ఎలాంటి దిగులు లేదు, మీరు నిశ్చింతగా కాశీ వెళ్ళండి అని చెప్పారు. విషయాలు పరిశీలిస్తే ములుగు సిద్ధాంతిగారు చెప్పిందే నిజమైంది.


## మహాతీర్థం పొడి

ఏ దేవుడికైనా, దేవతకైనా పూజ చేసేటప్పుడు మహాతీర్థం పొడి కొద్దిగా ఉపయోగించాలి. ఎలాంటి అభిషేకానికైనా ఈ మహాతీర్థం పొడిలో కొద్దిగా నీళ్ళు కలిపి అభిషేకం చేయండి. ఈ మహాతీర్థం పొడిలో 17 రకాల దేవతా ప్రీతికరమైన వనమూలికలు కలుస్తాయి. మహాతీర్థం పొడితోచేసే అభిషేకాలు, పూజలు మంచి ఫలితాలనిస్తాయి. ఇంతవరకు పూజాద్రవ్యాలతో ఈ రకమైన తీర్థం రాలేదు. ప్రజలకు సౌలభ్యంగా ఉండడానికి పురాతన గ్రంథాలు పరిశీలించి ఇది తయారుచేయడమైనది. దీనివల్ల సౌఖ్యం, సంతోషం కలుగుతాయి. ఇష్టదేవతా అనుగ్రహం కలుగుతుంది.

**రాహువు - కుజుడు - ధూమ్రకేతు అను ఉపగ్రహము**

**ప్రతికూలంగా ఉన్నప్పుడు ఇలాంటి ఫలితాలు సంభవిస్తాయి.**

ధనుంజయ్ రెడ్డి, గౌతమి భార్యాభర్తలు. ఇద్దరూ అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా ఉద్యోగం చేస్తున్నారు. అమెరికాలో పదేళ్ళపాటు ఉండి బాగా సంపాదించారు. కాలిఫోర్నియాలో ఇల్లు కొనుక్కున్నారు. చాలాకాలమైంది ఇండియా వెళ్ళివద్దామని మన దేశానికి వచ్చారు. ఓ నెలరోజుల పాటు అన్ని ప్రదేశాలు తిరిగారు. ముఖ్యమైన పుణ్యక్షేత్రాలను సందర్శించారు. వాళ్ళ కుటుంబం ఒంగోలులో ఉండేది. వాళ్ళ నాన్నగారు పేరున్న రాజకీయనాయకుడు – తల్లి సుగుణమ్మ గృహిణి. ఒంగోలులో 15 రోజులు ఉన్నారు. తల్లిదండ్రులతో, బంధువులతో సంతోషంగా కాలం గడుపుతున్నారు. వాళ్ళకు ఇద్దరు పిల్లలు. అబ్బాయి తేజ, అమ్మాయి రమ్య. వాళ్ళనాన్నగారు చక్రపాణి గారు చెప్పడంతో నన్ను వచ్చి కలిశారు. ధనుంజయ్ రెడ్డి జాతకంలో కుజ మహర్దశ నడుస్తోంది, కుజుడు నీచస్థితిలో బలహీనంగా ఉన్నాడు. దానికి తోడు ధూమ్రకేతు అనే ఉపగ్రహం ప్రతికూల ఫలితాలను ఇస్తుంది. భార్య గౌతమి జాతకంలో రాహువు మహర్దశ నడుస్తోంది, రాహువు సప్తమాంశంలో నీచబడి ఉన్నాడు. అమెరికా నుండి తెచ్చిన చాక్లెట్స్ ఇచ్చారు. అందరి జాతకాలు పరిశీలించాను. ప్రళయకాలభైరవ మహాపాశుపత హోమం చేయమని చెప్పాను. మేము వారం రోజులలో యు.ఎస్. వెళ్ళాలి, ఇప్పుడు చేయించలేము, అమెరికా వెళ్ళాక చేయిస్తామని చెప్పారు. వేదకర్మలు భారతదేశానికిగాని అమెరికాకు లేవు. ఇక్కడే చేయించాలి, మనది కర్మభూమి, భరతఖండం, వేదభూమి అంటారు. మీరు నిర్లక్ష్యం చేయకుండా ఈ కార్యక్రమం చేయండి కేవలం రెండు గంటలు మాత్రమే దీనికి సమయం పడుతుందని చెప్పాను. ఒంగోలు వెళ్ళి ఫోన్ చేసి చెప్తామని చెప్పి వెళ్ళిపోయారు. వాళ్ళ నాన్నగారు చక్రపాణిగారు ఫోన్ చేసి అడిగారు. నేను వివరంగా అన్నీ చెప్పాను. ఆయన శ్రద్ధగా విన్నారు. పిల్లలు ప్రయాణం హడావుడిలో ఉన్నారు. కార్యక్రమం చేసే విధంగా లేరు – మరేదో ఒకరకం ప్రత్యామ్నాయం ఆలోచన చేయమని అన్నారు. నేనేమీ సమాధానం చెప్పలేదు. కాలం గడుస్తుంది. కాలిఫోర్నియాలో వీళ్ళు కొనుక్కున్న ఇంట్లోనే ఉంటున్నారు. అలా ఓ నెల రోజులు గడిచింది. వాళ్ళ ఇంటి పక్కనే ఉన్న ఇంట్లో ఉంటున్న డానియెల్ ఓ రోజు ధనుంజయ్ రెడ్డిని పిలిచి, మీ ఇంటిముందు గడ్డి పెరిగింది, గార్డెన్ ట్రిమ్ చేయాలని తెలీదా ? మీ ఇంటిముందు గడ్డి పెరిగి మా ఇంట్లోకి దోమలు వస్తున్నాయి, ఏమిటీ న్యూసెన్స్ రెండు రోజుల్లో గార్డెన్ బాగు చేసుకో, ఇదే లాస్ట్ వార్నింగ్ అన్నాడు. ధనుంజయ్ రెడ్డి వాడి మాటలు పట్టించుకోలేదు. రెండు రోజుల తరువాత మూడో రోజు సాయంత్రం డానియెల్ ధనుంజయ్ రెడ్డి ఇంటికొచ్చి ధనుంజయ్‌ని రివాల్వర్‌తో కాల్చి చంపాడు.

శంభోమహాదేవ !

# శనైశ్చరుడు, కుజుడు - మహారాజయోగం

గణపతి బాబు వివాహం చేసుకున్నాడు. భార్య పేరు విమల. గణపతి బాబు ఒక కంప్యూటర్ ఇన్‌స్టిట్యూట్‌లో డి.టి.పి నేర్పిస్తున్నాడు. ఇతను అమాయకుడు. సంపాదన అంతంతమాత్రంగానే ఉంది. భార్య విమల మంచి తెలివిగలది, గుణవంతురాలు. గణపతి పేరు మీద ఐదెకరాల మాగాణి భూమి ఉంది. ఆనందరావు విమల వాళ్ళ అన్నయ్య. వీళ్ళ ఇంటిపరిస్థితి చూసి చాలిచాలని జీతంతో బ్రతకటం కష్టం. ఏదైనా వ్యాపారం చేసుకుంటే బాగుంటుంది. నేను నా స్నేహితుడు సీతారామ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాము. స్థలాలు, పొలాలు కొనడం అందులో అపార్ట్‌మెంట్స్ నిర్మించడం, వాటిని అమ్మడం ఇందులో బాగా లాభాలు ఉన్నాయి. గణపతిని కూడా భాగస్వామిగా తీసుకుంటాము అని చెల్లెలు విమలతో చెప్పాడు. భార్య మాటలు విని గణపతి ఉన్న ఐదు ఎకరాల పొలాన్ని అమ్మేసి ఆ వచ్చిన డబ్బులతో భాగస్వామిగా చేరాడు. సృజనా రియల్ ఎస్టేట్స్, భాగస్వాములు వీళ్ళు ముగ్గురే, ఆనంద రావు, సీతారామ్, గణపతి బాబు. గణపతి బాబుది శతభిష నక్షత్రం, గురు మహర్దశలో, రాహువు అంతర్దశ నడుస్తోంది. భార్య విమల జాతకంలో శుక్ర మహర్దశ నడుస్తోంది. ఆమెది కన్యాలగ్నం, మేషరాశి. ఆనంద్ రావు, సీతారామ్ ఇద్దరి జాతకాల్లో రాహువు మహర్దశ నడుస్తోంది. నమ్మిన వాళ్ళను ముంచడమే వీళ్ళ పని. రియల్ ఎస్టేట్ వ్యాపారం గురించి గణపతి బాబు చాలా కష్టపడ్డాడు. ఎన్నో అపార్ట్‌మెంట్‌లు కొనిపించాడు. కస్టమర్స్‌కి గణపతి బాబు పద్ధతులు నచ్చేవి. రియల్ ఎస్టేట్ ఓ సంవత్సరంపాటు బ్రహ్మాండంగా నడిచింది. లాభాల్లో గణపతి బాబుకి వాటా ఇవ్వాల్సి వస్తుందని కంపెనీ దివాళ తీసిందని చెప్పారు. ఆ విధంగా లెక్కలు రాసి చూపించారు. గణపతి బాబు కళ్ళనీళ్ళు పెట్టుకుని ఏడ్చాడు. లాభాలు రానందుకు కాదు, ఐదెకరాల మాగాణిని అమ్ముకున్నందుకు. కంపెనీ ఆస్తులన్నీ అప్పులు పోను మిగిలినవి పంచుకుందామని ఆనంద్ రావు, సీతాపతి ఇద్దరు మాస్టర్ ప్లాన్ వేశారు. దాని ప్రకారం ఆనంద్‌రావుకు పట్టణం నడిబొడ్డున ఉన్న ఐదు అంతస్తుల అపార్ట్‌మెంట్, సీతాపతికి తిరుపతిలో ఉన్న పెద్ద షాపింగ్ కాంప్లెక్స్, గణపతి బాబుకి మహబూబ్‌నగర్ జిల్లాలో ఓ గ్రామంలో ఉన్న యాభై ఎకరాలు ఎందుకు పనికిరాని భూమిని పంపకాల క్రింద నిర్ణయం చేశారు. ఆ భూమిలో గడ్డి కూడా మొలవదు. విమల అన్నయ్య చేసిన మోసాన్ని గ్రహించింది. భగవంతుడే దిక్కు అని ఆయన మీదే భారం వేసింది. ఆ యాభై ఎకరాల భూమిలోనే గుడిసె వేసుకుని, కూరగాయలు, ఆకుకూరలు పండించి జీవితం గడపాలని నిశ్చయించుకున్నారు. వాటాలు పంచేటప్పుడు ఆనంద్‌రావు, సీతాపతి అతితెలివికి పోయి గణపతి బాబుని పాతాళానికి తొక్కాలని, కోర్టుకు వెళ్ళే అవకాశం కూడా లేకుండా చేయాలని యాభై ఎకరాల భూమిని ఏదైతే గణపతి బాబుకి కేటాయించారో దానిని గణపతి బాబుకి వీళ్ళదగ్గర కొనుక్కున్నట్లుగా డాక్యుమెంట్స్ వ్రాయించి, రిజిష్టర్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్

చేయించాడు. గణపతి బాబుకి పెద్దగా తెలివితేటలు లేవు కాబట్టి దేనికీ అడ్డుచెప్పలేదు. విమల, గణపతి బాబు బాగా ఆలోచించి స్థలంలో ఒక బోర్‌వెల్ వేయించి తద్వారా కూరగాయలు పండించాలని నిర్ణయించుకున్నాడు. చుట్టుప్రక్కల ఎక్కడా నీటి వసతి లేదు. గణపతి బాబు జాతకంలో గురు మహర్దశలో రాహువు అంతర్దశ అయిపోయి శనిమహర్దశ ప్రారంభమైంది. విమల జాతకంలో శుక్రమహర్దశలో కుజుడి అంతర్దశ ప్రారంభమైంది. అక్కడ ఇక్కడ అప్పుచేసి తెచ్చిన డబ్బులతో బోర్‌వెల్ వేయిస్తున్నాడు. వంద అడుగులు వేసిన నీళ్ళు పడలేదు. ఇంకో ప్రదేశంలో బోర్‌వెల్ 75 అడుగులు వేశారు, నీళ్ళు పడలేదు. ఆ ప్రదేశంలో పెద్ద బండరాయి పడింది. కూలీలను పెట్టి తవ్వించారు. అక్కడ మొత్తం బండరాయి తప్ప ఇంకేమీ లేదు. ఇంతలోకి విషయాలన్నీ తెలుసుకున్న గణపతి బాబు అన్నయ్య విజయ్‌బాబు వీళ్ళు ఉంటున్న ప్రదేశానికి వచ్చాడు.

జరిగిందంతా చెప్పి గణపతి బాబు అన్నయ్యని కౌగిలించుకుని ఏడ్చాడు. నువ్వేమి భయపడకు గణపతి, నిన్ను అన్నివిధాలా నేను ఆదుకుంటాను అని ఓదార్చాడు. ఆ మరుసటి రోజు ఉదయాన్నే ఆ బోర్లు తవ్విన ప్రదేశాల్ని విజయ్‌బాబు పరిశీలించాడు. రెండోచోట పడ్డ బండరాయిని చూసి ఆశ్చర్యపోయాడు. అది అత్యంత ఖరీదైన గెలాక్సీ రాయి. తమ్ముడికి విషయమంతా చెప్పాడు. ప్రభుత్వసంబంధమైన ఫార్మాలిటీస్ అన్నీ దగ్గరుండి పూర్తి చేయించాడు విజయ్‌బాబు. అప్పుడు చెప్పాడు తమ్ముడికి అరెయ్ అది రాయి కాదురా బంగారు కొండ, అత్యంత ఖరీదైన గెలాక్సీ రాయి, యాభై ఎకరాలలో గెలాక్సీ రాయి ఉందంటే నువ్వు ఎన్నికోట్లు సంపాదిస్తావో నీకే తెలియదు. అంతగొప్ప సంపద నీకు భగవంతుడు ఇచ్చాడురా అని వివరంగా చెప్పాడు. విమల, గణపతి బాబు చాలా సంతోషంగా ఉన్నారు. గెలాక్సీ రాయి మైనింగ్ ప్రొప్రైటర్‌గా గణపతి బాబు కోట్లు సంపాదించాడు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి పట్టణంలోను ఇల్లు, అపార్ట్‌మెంట్స్ కట్టుకున్నాడు. వందలాది ఎకరాల మామిడి తోటల్ని, కొబ్బరి తోటల్ని, మాగాణిని కొనుగోలు చేశాడు. విమల విజయ్‌బాబుకి కొంత వాటా ఇద్దామని భావించింది. బావగారు మీక్కూడా కొంత వాటా ఇవ్వాలనుకుంటున్నాము అని విజయ్‌బాబుతో చెప్పారు. అమ్మ మీ అభిమానానికి సంతోషం నాకు ఎలాంటి వాటా అక్కర్లేదు, మీరిచ్చినా నేను తీసుకోను, మీరు బాగున్నారు నాకు అంతేచాలు అన్నాడు. గణపతి అన్నయ్య ఇదంతా నీ దయ వల్లే కదా జరిగింది. నువ్వు వాటా తీసుకోకపోతే ఎలా, నాకు ఎలాంటి వాటా వద్దురా. అమ్మానాన్న పేరు మీద ఒక అన్నదాన సత్రం కట్టు. మనకి జన్మనిచ్చిన వారిని మనం మర్చిపోకూడదు. నాకు ఇదే సంతోషం అన్నాడు. అమ్మానాన్న పేరు మీద గణపతి బాబు పెద్ద అన్నదాన సత్రాన్ని కట్టాడు.

**మాతృదేవోభవ – పితృదేవోభవ.**

శంభోమహాదేవ !

## రవి – వైద్యవిద్య – పరిశోధకుడు

ప్రఖ్యాతి చెందిన ఒక దేశంలో ఠాకూర్ అనే ఒక డాక్టర్ ఉన్నాడు. ఆయన డాక్టరే కాదు, వైద్యవిద్య పరిశోధకుడు. ఎక్కువ సమయం ప్రయోగాల కోసమే వెచ్చించేవాడు. ప్రయోగాలకు అవసరమైన డబ్బు కోసం ఎన్నో ఆస్తులు అమ్మేశాడు. ఎన్నోరకాల మందులను కనుగొన్నాడు, మానవాళికి సేవ చేశాడు. అతను కీర్తిప్రతిష్టలు కోరుకుంటాడు కానీ డబ్బులు కోరుకోడు. తన పరిశోధనా ఫలితాల వల్ల కనుగొన్న మందులను, వాటి ఫార్ములాను ప్రభుత్వానికి ఉచితంగా ఇచ్చేవాడు. ఆయన ఎంతోకాలంగా అనుకుంటున్న ఒక ప్రయోగం విజయవంతమైంది. నేను కూడా వెళ్ళి పరిశీలించి వచ్చాను. సిగరెట్టు, మద్యం మాన్పించే ప్రత్యామ్నాయాన్ని డాక్టర్ ఠాకూర్ కనుగొన్నాడు. అందరికీ సిగరెట్లు ఇచ్చారు, అందరూ సిగరెట్లు తాగారు. కొంతమంది నాలుగైదు సిగరెట్లు కాల్చారు. సిగరెట్టు కాలుస్తున్న అనుభూతి కలిగిందే కానీ మరో రకమైన అనుభూతి ఏదీ కలగలేదు. తర్వాత మద్యం గ్లాసులో పోసుకొని తను తాగుతూ అందరికీ మద్యం బాటిల్స్ ఇచ్చాడు. అందరూ మద్యం తాగుతున్నారు. మద్యం తాగుతున్న ఫీలింగ్ కలిగేది. ఏమాత్రం తేడా కొద్దిగా కూడా లేదు. మత్తు కూడా వచ్చింది. మద్యం వాసన ఎలా ఉంటుందో ఇది అలాగే ఉంది. దీని రంగు, రుచి కూడా మద్యంలాగే ఉంది. ఇది ఈ నోట, ఆ నోట అందరికీ తెలిసింది. అయితే ఇతను తయారు చేసిన సిగరెట్ల వల్ల కానీ, మద్యం వల్లకానీ ఎలాంటి దుష్ఫలితాలు ఉండవు. అనుభూతి మాత్రం సిగరెట్ కాల్చినట్లే ఉంటుంది. మద్యం తాగినట్లే ఉంటుంది. దీనిని ప్రభుత్వానికి అందజేసి ప్రజలకు సేవ చేయాలి, సిగరెట్లు, మద్యం వల్ల ఎలాంటి దుష్ఫలితాలు ఏర్పడకుండా తాను తయారు చేసిన వాటిని ప్రభుత్వం మార్కెట్‌లోకి పంపిస్తే, ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది, ప్రజల ఆరోగ్యం కూడా చెడిపోదు. ఈ రకమైన ప్రయోగం విజయవంతం కావడం మద్యం తయారు చేసే కంపెనీలకు, సిగరెట్లు తయారు చేసే కంపెనీలకు గొడ్డలివేటు అవుతుంది. వాళ్ళందరు ఒక సిండికేట్‌గా ఏర్పడి ఈయన మీద నిఘా పెట్టారు. ఈయన ఫార్ములా అందజేయడానికి హెల్త్ మినిస్టర్ దగ్గర అపాయింట్‌మెంట్ తీసుకున్నాడు. అన్నీ సర్దుకొని హెల్త్ మినిస్టర్ దగ్గరకి కారులో బయలుదేరాడు. సిండికేట్ వాళ్ళకి అమ్ముడుపోయిన డ్రైవర్ కారు డ్రైవ్ చేస్తున్నాడు. ఎదురుగుండా వేగంగా లారీ వస్తుంది. కారు స్పీడ్ పెంచి తను కిందకి దూకేశాడు. కారు వెళ్ళి లారిని గుద్దుకుంది, డా॥ ఠాకూర్ అక్కడికక్కడే మరణించాడు. సిండికేట్ వాళ్ళు నియమించిన గుండాలు హడావుడిగా కారు దగ్గరకు వెళ్ళి, ఆయన సూట్‌కేసుని తీసుకుని, సిండికేట్ వాళ్ళకి అందించారు. ఇది చాలా పెద్ద విషయం కాబట్టి డ్రైవర్ తాగి యాక్సిడెంట్ చేశాడని ఒక అబద్ధం కల్పించి, దానిని నిజమని పత్రికల్లో వ్రాయించారు. ఏ వ్యక్తి అయినా, ఏ నాయకుడైనా, ఏ వృత్తిలో ఉన్నవాడైనా ప్రజలకు సహాయం చేయాలని గట్టి సంకల్పంతో ఉంటే ప్రజల జాతకాలు బాగాలేనప్పుడు ఆ వ్యక్తి శాశ్వతంగా దూరమైపోతాడు. దీనిని సామూహిక దరిద్ర్యం అంటారు.

శంభోమహాదేవ

## సామూహిక దుష్టగ్రహ దశలు - ప్రభావాలు.

పూణెలోని ఒక కాలనీలో సదాశివ్ దేశ్‌ముఖ్ అని ఒక ఆయన ఉండేవాడు. ఆయన భార్య పేరు భవాని. సదాశివ్ దేశ్‌ముఖ్ ఇన్‌కంటాక్స్ అధికారిగా పనిచేసి రిటైర్డ్ అయ్యాడు. ఆయనకు ఇద్దరు మగపిల్లలు, ఒక ఆడపిల్ల, అమ్మాయి పేరు లక్ష్మీబాయి. అమ్మాయికి పెళ్ళి చేయాలన్న ఉద్దేశ్యంతో జాతకం చూపించడానికి నా దగ్గరకు వచ్చారు. నేను అమ్మాయి జాతకం పరిశీలించాను. నాకు మీ ఇంట్లో అందరి జాతకాలు కావాలండి, అప్పుడు కానీ నేను ఏ విషయం చెప్పలేను అన్నాను. ఓ పదిరోజుల తర్వాత ఆయన మగపిల్లలు ఇద్దరి జాతకాలు, ఆయన జాతకం, భార్య జాతకం తీసుకుని వచ్చాడు. అన్ని జాతకాలు జాగ్రత్తగా పరిశీలించాను. ఈ అమ్మాయికి పెళ్ళి జరిగే అవకాశం లేదు, జరగకపోవడానికి కూడా కారణాలు ఏమీ లేవు, అమ్మాయి చదువుకుంది, అందగత్తె, ఉద్యోగం చేస్తుంది, పెళ్ళి అయ్యే సూచనలు మాత్రం కనబడడం లేదు. ఓ పదినిమిషాల పాటు నాకేమీ అర్థం కాలేదు. ఇంట్లో అందరికీ నడుస్తున్న దశ చూద్దామని చూశాను, అలా ఇరువై నిమిషాల సేపు జాతకాలు పరిశీలించాను. సాధారణంగా నేను ఏ జాతకమైనా చూస్తే రెండు నిమిషాల్లో నాకర్థమైపోతుంది మూడవ నిమిషంలో ఫలితం చెప్పేస్తాను కానీ ఇక్కడి పరిస్థితి వేరుగా ఉంది. నేను దేశ్‌ముఖ్ గారికి ఒకే మాట చెప్పాను. మీ ఇంటిల్లిపాది అందరి పేరుమీద అఘోరపాశుపత హోమం, అమృతమహాపాశుపత హోమం, మృత్యుంజయ హోమం చేయించండి, తర్వాత పెళ్లి విషయం మాట్లాడదామని చెప్పాను. ఆయన కొంత అసంతృప్తికి లోనయ్యారు. నేను అడుగుతున్నదేమిటి? మీరు చెప్తున్నదేమిటి ? సిద్ధాంతిగారు అన్నాడు. ఇంతకంటే వివరంగా నేను చెప్పలేను. కుటుంబం మొత్తానికి అరిష్టం సూచిస్తుంది, అందరికి పాపగ్రహాల దశలే నడుస్తున్నాయి. నేను చెప్పిన పరిహారాలు చేయించండి అన్నాను. ఆ పరిహార క్రతువులు చేసే విధానం వివరంగా వ్రాసిచ్చి పంపాను. ఏం జరిగిందో, ఎలా జరిగిందో కానీ వాళ్ళు ఓ బాబాగారిని కలిసి అమ్మాయికి పెళ్ళి నిశ్చయం చేసుకున్నారు. నిశ్చితార్థం కూడా జరిగిపోయింది. వీళ్ళ ఇంట్లో ఒక పోర్షన్‌లో నలుగురు విద్యార్థులు అద్దెకు ఉంటున్నారు. వాళ్ళు దాదాపు ఐదు సంవత్సరాల నుండి అక్కడ అద్దెకు ఉంటున్నారు. ఆ కాలనీలో జరిగే ప్రతి మంచి పనికి, ఉత్సవాలకు, ఊరేగింపులకు, అన్నదానానికి ఇలాంటి కార్యక్రమాలన్నింటికీ సహకరించేవాళ్ళు, ముందుండేవాళ్ళు. ఎవ్వరికీ ఎలాంటి అలవాట్లు లేవు. కాలేజీ నుండి సాయంత్రం ఏడింటికి వస్తారు. భోజనం వండుకుని తిని తొమ్మిది గంటలకల్లా పడుకునేవాళ్ళు. చాలా బుద్ధిమంతులైన పిల్లలుగా ఆ కాలనీలో వాళ్ళకు మంచి పేరు ఉంది. కాలం నడుస్తోంది. నేటివ్ ప్లేస్‌కి వెళ్ళివస్తామని దేశ్‌ముఖ్ గారికి చెప్పి ముఖ్యమైన కాగితాలు ఉన్న పెట్టెలు రెండు వాళ్ళింట్లో భద్రపరచమన్నారు. నేటివ్ ప్లేస్‌కి వెళ్లినప్పుడల్లా ఇలా దాచడం మామూలే గనక ఆ రెండు పెట్టెల్ని తీసుకువెళ్ళి వాళ్ళింట్లో భద్రపరిచారు, వెళ్ళొస్తామని సెలవు తీసుకుని వెళ్ళిపోయారు. ఓ వారం రోజుల తరువాత ఢిల్లీలో ఓ ముఖ్యమైన ప్రాంతంలో ఆత్మాహుతి దాడి జరిగింది.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

చాలామంది చనిపోయారు. దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రధానమంత్రి పాకిస్తాన్‌ని గట్టిగా హెచ్చరించాడు. పోలీసులు రంగంలోకి దిగారు, ఈ ఆత్మాహుతి దాడి చేసిన వాళ్ళ వివరాలు సేకరించడానికి ప్రయత్నం చేశారు. అందరి దేహాలు రక్తపు ముద్దల్లాగా ఉన్నాయి, ఎవరి మొహం గుర్తు పట్టేదిగా లేదు, పైగా సగానికి పైగా కాలిపోయి ఉన్నాయి. శవాల జేబులు వెదికారు, బూట్లు వెతికారు. ఏ రకమైన ఆధారం దొరకలేదు. హోమ్ మంత్రి పోలీసుల మీద మండిపడ్డాడు. దాంతో సిబిఐ వాళ్ళు రంగంలోకి దిగారు. ఆ ప్రదేశం మొత్తాన్ని నిశితంగా ఇరువై గంటలు పరిశీలించారు. 90% తగలబడిపోయిన ఒక రేషన్ కార్డు కనబడింది. కార్డు మొత్తం తగలబడిపోయింది. పైన రేషన్‌కార్డు నెంబర్ మాత్రం కనబడుతుంది. నెంబర్ ప్రక్కన రాష్ట్రం పేరు కొద్దిగా కనబడుతుంది. నానా చావు చచ్చి ఆ రేషన్ కార్డు నెంబర్, అది ఏ రాష్ట్రానికి సంబంధించినది తెలుసుకున్నారు. ఇక పరిశోధన వేగం చేశారు. ఆ రేషన్ కార్డు ఎవరిదో వాళ్ళు ఎక్కడుంటారో, ఇతరాత్ర వివరాలు అన్నీ మహారాష్ట్ర ప్రభుత్వం, మహారాష్ట్ర పోలీసులు సిబిఐ వాళ్ళకి సమాచారం ఇచ్చారు.

పోలీస్ బలగం మొత్తం దేశ్‌ముఖ్ గారి ఇంటిని చుట్టుముట్టింది. పాతికమంది పోలీసులు లోపలికి వెళ్ళారు. దేశ్‌ముఖ్ గారు ఎదురొచ్చారు. ఇక్కడ ఎవరెవరు ఉంటారని అడిగాడు, మా కుటుంబం ఉంటుంది, పక్క పోర్షన్‌లో నలుగురు విద్యార్థులు ఐదేళ్ళుగా అద్దెకు ఉంటున్నారు అని వివరంగా అన్ని విషయాలు చెప్పారు. పోలీసులు తాళం పగలకొట్టి లోపలికి ప్రవేశించారు. అక్కడ వాళ్ళకు ఉగ్రవాద సాహిత్యం, జీహాద్ గురించిన కాగితాలు అవన్నీ కనబడ్డాయి. ఇళ్ళంతా గాలించారు ఇవి తప్ప ఏమీ దొరకలేదు. వెంటనే పోలీస్ కమీషనర్ దేశ్‌ముఖ్ ఇంటిని సోదా చేయమని చెప్పాడు. ఇరువై మంది పోలీసులు ఇంట్లోకి ప్రవేశించి అనువణువు గాలించారు. వాళ్ళకు రెండు పెట్టెలు కనబడ్డాయి. ఆ పెట్టెలు పక్క పోర్షన్‌లో ఉన్న స్టూడెంట్స్‌వి, అదే చెప్పాడు దేశమ్‌ముఖ్. పెట్టెలు పగలగొట్టి చూశారు. అందులో రివాల్వర్‌లు, బాంబులు, ఏకె 47 తుపాకులు, కత్తులు ఇలాంటివన్నీ కనబడ్డాయి. తీవ్రవాదులకు ఆశ్రయం కల్పించారన్న నేరంతో దేశ్‌ముఖ్ కుటుంబం మొత్తాన్ని స్పెషల్ కోర్టులో హాజరుపరిచారు. స్పెషల్ కోర్టు పద్నాలుగు రోజులు రిమాండ్ విధించింది. ఎన్నిసార్లు, ఎన్నినెలలు ప్రయత్నించినా కోర్టులో బెయిల్ రాలేదు. సామూహికమైన దుష్టదశలు నడుస్తున్నప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతాయి. సామూహిక దుష్టదశలు నడుస్తున్నవారు ఒకేకారులో ప్రయాణం చేయడం, విహారయాత్రాలకు వెళ్ళడం, పెళ్ళిళ్ళకు వెళ్ళడం, బోటు షికారుకు వెళ్ళడం ఇలాంటివి మానుకోవాలి. రైలు, బస్సు ప్రయాణాలు చేయవచ్చు తప్పదు గనుక. అదికూడా తప్పనిపరిస్థితిలో.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

శంభోమహాదేవ

## శుక్రగ్రహ అనుగ్రహం - ఫలితాలు

ఇది చాలాకాలం క్రితం జరిగిన సంఘటన. మా ఊళ్ళో వడ్రంగి సాంబయ్య అనే మేస్త్రీ ఉండేవాడు. అతను వడ్రంగి పని చేస్తాడు కాబట్టి, అందరూ వడ్రంగి సాంబయ్య అని పిలిచేవారు. ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు. పెద్దమ్మాయి సుమలత, రెండవ అమ్మాయి లక్ష్మీలత. పెద్దమ్మాయి పెళ్ళిచేసి అప్పుల పాలయ్యాడు. ఇల్లు గడవడం కష్టంగా ఉంది. ఒక రోజు నేను కబురుపెడితే నా దగ్గరకు వచ్చాడు. నేను దేవదారు గంధపు చెక్కలతో చిన్న పూజామందిరం తయారు చేయమని చెప్పాను. దేవదారు గంధపు చెక్కలు నేనే ఇచ్చాను. రోజూ వరండాలో కూర్చొని పనిచేసేవాడు. ఓ రోజు మాటల్లో తన బాధలన్నీ చెప్పాడు. అమ్మాయి పెళ్ళిచేసి అప్పుల పాలయ్యాను, ఇల్లు గడవడం కష్టంగా ఉందని, రెండవ అమ్మాయికి అసలు పెళ్ళే చేయలేను, నా బ్రతుకు ఇలా తయారైంది అని బాధపడ్డాడు. నేను సాంబయ్య నీ జాతకం ఉందా అని అడిగాను. అంటే నువ్వు పుట్టిన తేదీ, సమయం, పుట్టిన ఊరు కావాలి అన్నాను. అవన్నీ ఏవీలేవు సిద్ధాంతిగారు, అమావాస్య నాడు పుట్టానని మా అమ్మ అంటుండేది, అంతకుమించి నాకేమీ తెలియదు. మీ రెండవ అమ్మాయి లక్ష్మీలత జాతకం ఉందా అని అడిగాను. అమ్మాయి పుట్టిన వివరాలన్నీ ఇంట్లో పుస్తకంలో వ్రాసి ఉన్నాయండి అని చెప్పాడు. మరుసటి రోజు తీసుకురమ్మన్నాను, తీసుకువచ్చాడు. జాతకం చూసాను, జాతకం చాలా బాగుంది. పితృస్థానాధిపతి అయిన శుక్రుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. పైగా మిత్రగ్రహం అయిన బుధుడితో కలిసి ఉన్నాడు. ఆ అమ్మాయికి శుక్ర మహర్దశ నడుస్తుంది. నీకేమీ పర్వాలేదు సాంబయ్య, నీకు మంచి భవిష్యత్తు ఉంది అని చెప్పి **"ఐశ్వర్యనాగిని"** డబ్బా ఒకటి చేతికి ఇచ్చాను. అది ఉపయోగించుకునే విధానం చెప్పాను. పూజామందిరం పూర్తయ్యింది. డబ్బులు ఇచ్చి పంపించేశాను. మా ఊరి బయట భవంతిలో వడ్రంగి పని చేయడానికి ఒప్పుకున్నాడు సాంబయ్య, ఆ భవంతి యజమాని ఎంతమందిని అడిగినా ఊరు బయట కదా అంత దూరం రాలేము కదా అన్నారు. సాంబయ్య మాత్రం ఒప్పుకున్నాడు. అక్కడ చెదలు పట్టిన దర్వాజాలను తొలగించి కొత్త దర్వాజాలు అమరుస్తున్నారు. పాత దర్వాజాలు బాగా చెదలు పట్టి ఉన్నాయి. యథాప్రకారం మూడవ రోజు కూడా పనికి వెళ్ళాడు. ఓ దర్వాజాను సుత్తెతో కొడుతున్నాడు. అది పాత దర్వాజ. అంతా చెదలు పట్టిపోయి ఉంది. రెండు దెబ్బలు కొట్టగానే అది కిందపడిపోయింది. వెంటనే గోడలో నుండి వజ్రాలు కింద పడ్డాయి. సాంబయ్య అవన్నీ ఏరుకుని చేతిలో పెట్టుకుని చూశాడు, మొత్తం 12 వజ్రాలు. వాటిని భద్రపరుచుకుని ఇంకో నాలుగు దర్వాజాలు పగలకొట్టాడు. అన్నీచోట్ల చెదలు తప్ప ఏమీ బయటపడలేదు. ఇంకో దర్వాజ పగలకొట్టాడు, దాని గోడలో నుండి వజ్రాలు కిందపడ్డాయి. అవి మొత్తం ఏరుకుని లెక్కపెట్టాడు. ఇరువై వజ్రాలు, అందులో మూడు వజ్రాలు చాలాపెద్దవి. వాటిని కూడా భద్రపరుచుకుని ఇంట్లో దాచిపెట్టి, భవంతి పని పూర్తిచేశాడు. తరువాత కొంతకాలం గడిచాక ఒక్కొక్క వజ్రం అమ్ముకుంటూ వచ్చాడు. ఓ సినిమా హాలు కట్టాడు. నాలుగు అంతస్తుల బిల్డింగ్ కట్టాడు. వంద ఎకరాల నిమ్మతోట కొన్నాడు. అతని జీవితమే మారిపోయింది. దొరికిన వజ్రాల విలువ ఎంతో ఎన్ని వజ్రాలు అమ్మాడో, ఎన్ని దాచాడో, ఎంత డబ్బు వచ్చిందో సాంబయ్యకి తప్ప మరెవరికీ తెలియదు. ఇదే ఆకస్మిక అదృష్టం. శుక్రగ్రహం ఇచ్చే ఫలితం.

**www.mulugu.com** చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు
కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.



శంభోమహాదేవ

# షిరిడీ మహాసమాధి సమస్త సౌఖ్యాలకు వారధి

రుద్రాంశ సంభూతుడు పరమేశ్వర మానసపుత్రుడు కోట్లాది జనుల భక్తికి, తపస్సుకు మెచ్చి సామూహికంగా భక్తులందరికీ పరమేశ్వరుడు ఇచ్చిన వర దర్శనం, అభయహస్తం శ్రీ షిరిడీ సాయిబాబా అవతారం. రుద్రావతి–ఇతిరుద్ర: దు:ఖములను నివారించువాడు అని అర్థము. శుభంకరోతి ఇతి శంకర: (శంకరోతి) శుభములు, శక్తి కలుగజేయువాడు అని అర్థము. శంకరుడు దు:ఖములను నివారించి భక్తులు కోరిన వెంటనే శుభములు కలుగజేస్తున్న శ్రీ బాబావారు రుద్రాంశసంభూతులే. ఇట్టి కారణజన్ములు ఉత్తమ గ్రహస్థితిని ఎంచుకొని ఆ సమయమందు భూమిపై అవతారాన్ని దాల్చెదరు. తమ కార్యక్రమాలు నిర్వర్తించి దేహత్యాగానంతరము బ్రహ్మాండములో విలీనమగుట ఇది సృష్టిక్రమంలో ఒక భాగమని భగవద్గీత ప్రమాణము. దేహ త్యాగానంతరము తమ మహిమల్ని ఉద్దీప్తింపచేసి పన్నులను కాపాడుతారా, లేక మరోమానవ జన్మను పొంది ఉద్దరిస్తారా ? రెండింటికి వారు సమర్థులేనని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. శ్రీ షిరిడీ సాయిబాబావారి సూక్తులలో సమాధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. అట్టి సమాధిస్థితి చెందుటకు వారు దేహత్యాగము చేసిన సమయము గ్రహస్థితి గురించి పరిశీలనా ప్రస్తావన. విశిష్ట గ్రహస్థితిలో తాను నిర్ణయించుకున్న సమయమునందు శ్రీ షిరిడీ సాయిబాబా దేహత్యాగము చేశారన్నది జగద్వితము. అనంతమైన ఈ ప్రపంచంలో అనన్య సామాన్యమైన మహిమలు నేటికీ కనిపిస్తున్నాయి, వినిపిస్తున్నాయి. సమాధి నుండే సర్వకార్యాలు నిర్వర్తించగలనని వారు చెప్పిన – విషయంలో ఆచరణలో సుస్పష్టం. తమ సమాధి ఎక్కడ ఏ విధంగా ఉండాలో సాయిబాబా భక్తులకు స్పష్టంగానే సూచించారు. ప్రస్తుత మందిరంలోనే తన సమాధి నిర్మితమౌతుందని బాబావారు అంతర్లీనంగా తన భక్తలకు సూచించారు. దేహత్యాగ ముహూర్తము కూడా వారి నిర్ణయమే. తత్ ముహూర్త గ్రహస్థితి వారికి విదితమే అవధూతలు నిర్యాణ సమయంలో సైతం నిర్వర్తించవలసిన కార్యములను దృష్టిలో ఉంచుకొని తదనుగుణమైన గ్రహస్థితిని అనుసరించే దేహత్యాగము చేయుట జరుగుతుంది. శ్రీ బాబావారి మహిమలు, చరిత్ర వారి నిర్యాణ ఘడియలు, గ్రహస్థితిపై విషయాల్ని ధృవీకరిస్తున్నాయి. 1918 అక్టోబర్ 15వ తేదీన మంగళవారము మధ్యాహ్నము 2.23 ని|| దశమి వెళ్ళి ఏకాదశి ఘడియలు ప్రారంభమైన మకరలగ్న, మకరరాశిలో పాంచ భౌతిక దేహాన్ని విడిచారు. ఆయుఃకారకుడైన శని లగ్నాధిపతినిగా గల ఈ లగ్నము పట్టుదల, నైతిక ధర్మచింతన, సన్యాసయోగము, అతీంద్రీయశక్తులు, దీర్ఘకాలిక ఆయుర్భావము దీర్ఘకాల

**శ్రీబాబావారి పాంతభౌతిక దేహ త్యాగము చేసినప్పటి గ్రహస్థితి**

| | | | |
|---|---|---|---|
| | | కే | గు |
| | 15-10-1918 | | |
| ల చం | | | శ |
| | కు రా | | ర శు బు |

స్థిరత్వము కలిగియుండుట మొదలగు భావాలను సూచించునది. పాపగ్రహములు బలహీనములై శుభ గ్రహములు బలవత్తరమై లగ్నాధిపతి అష్టమ స్థితిలో నుండగా బాబావారు పాంచభౌతిక దేహాన్ని విడిచారు. ద్వాదశరాశులలో మొదటిది మేషము. మకరం పదవ స్థానం. ఈ స్థానమునకు కర్మస్థానమని పేరు. భక్తజనుల కర్మపరిపక్వతకు జీవనమునకు తాను గురువునై ఉద్ధరించగలనని దీని పరమార్థము. ప్రారబ్ధకర్మననుసరించి సంభవించే ఎట్టి కష్టముల నుండైనా రక్షించగలనని, వాటికి కారకుడూ, నాయకుడూ తానేనని, శాస్త్రార్థము మకర నక్షత్రమునకు ఓ ప్రత్యేకత గలదు. ఏకాదశ రుద్రులలో ఒకడైన సూర్యభగవానుడు మకరరాశిలో ప్రవేశించినప్పుడే మకర సంక్రమణము ప్రారంభమగును. వేదాంత సంబంధమైన యోగాలు పరిశీలించునపుడు మకరలగ్నాధిపతి మకరరాశి స్థితి గ్రహములను పరిశీలించి ఫలితములు చెప్పడం జరుగుతుంది. జనవశ్యమునకు జన ఆకర్షణకు మకర రాశ్యాధిపతి శనే కారకుడు సర్వజన పాలన రక్షణ ధ్యేయంగా శ్రీ షిరిడీ సాయిబాబా కలియుగాంతము వరకూ తన కార్యక్రమ నిర్వహణలో భాగంగా ఈ మకరలగ్న, మకరరాశియందు నిర్యాణం చెందారని గ్రహశాస్త్రా పరిశీలనాంశములో తెలియజేయదగినది. ఒక్కొక్క విషయాన్ని ఒక్కొక్క వేరు వేరు విధములుగా, వారి శాస్త్రసంబంధమైన జ్ఞానాన్ని అనుసరించి పరిశీలిస్తారు. పరమేశ్వర దయాలబ్ధమైన జ్యోతిష్య పరిజ్ఞానాన్ని అనుసరించి నేను పరిశీలించిన అంశాలు మనవి చేశాను.



శంభోమహాదేవ

## శనిగ్రహ ప్రభావం - ఫలితాలు


## శనైశ్చరుడు ధర్మానికే పట్టం కడతాడు.

అది 1984వ సంవత్సరంలో ఒరిస్సాలో జరిగిన ఓ సంఘటన. రణధీర్ వర్మ ఐ.జి, యాంటి కరెప్షన్ బ్యూరో. ఇతను మంచి పోలీస్ అధికారి. న్యాయంకోసం, ధర్మంకోసం పోరాడుతాడు. ఎవరైనా, ఏదైనా తప్పు చేస్తే అది తనకే జరిగిందని భావిస్తాడు. నేరస్థులను చిత్రహింసలకు గురిచేస్తాడు. ఎటువంటి నిజాన్నైనా కక్కిస్తాడు. ఇతనికి శని మహర్దశ నడుస్తుంది. శని ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఇతను చాలా నిజాయితీపరుడు. వృత్తిధర్మం పట్ల అంకితభావం కలవాడు. ఇంకో కోణంలో అందరికీ చేతనైన సహాయం చేస్తాడు. తాను పెద్దపోలీస్ ఆఫీసర్ అయినా డ్రైవర్లతో, కానిస్టేబుల్స్‌తో కూడా కలిసి సరదాగా ఉంటాడు. వాళ్ళ కష్టసుఖాలు తెలుసుకుంటాడు. వాళ్ళకు వీలైనంత వరకు సహాయం చేస్తాడు. ప్రతి మంచిపనికి ముందుంటాడు. వృత్తిసంబంధమైన విషయాల్లో ఇతను ఎవరి మాటా వినడు. నేరము-శిక్ష ఇదే ఇతని సిద్ధాంతం. ఒకసారి అతని డ్రైవర్ ప్రకాష్‌కు యాక్సిడెంట్ జరిగి చాలా రక్తం పోయింది. ఇతనికి అర్జెంటుగా రక్తం ఎక్కించకపోతే బ్రతకడని డాక్టర్లు నిర్ణయించుకున్నారు. ప్రకాష్‌కు కావల్సింది 'వో' నెగిటివ్ రక్తం. ఆ రక్తం హాస్పటల్‌లో అందుబాటులో లేదు. ప్రకాష్ మృత్యువుతో పోరాడుతున్నాడు. అక్కడున్నవాళ్ళలో ఎవరికీ కూడాను ఇతని గ్రూపు రక్తం లేదు. ఇంతలో డ్రైవర్ ప్రకాష్‌ని చూడడానికి రణధీర్ వర్మ హాస్పటల్‌కి వచ్చాడు. డాక్టర్లు పరిస్థితి వివరించారు. అర్జెంటుగా వో నెగిటివ్ రక్తం కావాలని చెప్పారు. రణధీర్ వర్మ నాది కూడా వో నెగిటివ్ రక్తమే, నా రక్తం తీసి అతనికి ఎక్కించండి అన్నాడు. డాక్టర్లు అదే చేసారు. ప్రకాష్ ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రకాష్ భార్య రాధిక గర్భవతిగా ఉంది, ఎనిమిదవ నెల. ఆమె కూడా హాస్పటల్‌కి రావడంతో రణధీర్ వర్మకు ఈ విషయాలు తెలిసాయి. వారం రోజులు గడిచాక డ్రైవర్ ప్రకాష్ ఆఫీస్‌కు వచ్చాడు. డ్యూటీలో చేరుతున్నాను సార్ అన్నాడు. దాంతో రణధీర్ వర్మ నువ్వు డ్యూటీ ఏమీ చెయ్యక్కర్లేదు, ముందు నీ భార్యను జాగ్రత్తగా చూసుకో, నీకు నెలరోజులు మెడికల్ లీవ్ శాంక్షన్ చేస్తున్నాను అని పదివేలు చేతిలో పెట్టి ఇంటికెళ్ళమన్నాడు. ప్రకాష్ నేను బాగానే ఉన్నాను, డ్యూటీ చేస్తాను సార్ అన్నాడు. నాకన్నీ తెలుసు నెలరోజులు తరువాత డ్యూటీలోకి రా, ముందు ఇంట్లో నీ భార్యను చూసుకో అని అభిమానంగా అన్నాడు. ప్రకాష్ సెల్యూట్ చేసి బయటకు వచ్చాడు. నెలరోజులపాటు భార్యను చక్కగా చూసుకున్నాడు. ఆయనిచ్చిన పదివేలు ఎంతగానో ఉపయోగపడ్డాయి. పుట్టిన పిల్లవాడికి రణధీర్ వర్మ పేరే పెట్టుకున్నాడు ప్రకాష్. డ్యూటీలో చేరాడు. కాలం అలా గడుస్తూ ఉంది. ఎ.సి.బి. ఐ.జి గా రణధీర్ వర్మకు రాష్ట్రవ్యాప్తంగా పెద్దపేరు వచ్చింది. ఎంతోమంది లంచగొండుల్ని పట్టుకున్నాడు. కేసులు పెట్టి జైళ్ళకు పంపించాడు. ఆఫీస్‌లలో లంచాలు తీసుకోవాలంటే ఉద్యోగస్థులు భయపడే పరిస్థితి వచ్చింది. చాలాకాలంగా రణధీర్ వర్మ ఆదిత్య పట్నాయక్ అనే అధికారి మీద నిఘా పెట్టాడు. ఆదిత్య రాష్ట్రస్థాయి అధికారి. ఇతని జాతకంలో రాహు మహర్దశ నడుస్తోంది. నీటిపారుదల శాఖకు చీఫ్ ఇంజనీర్. అతని అవినీతి గురించి

పేపర్లో వ్రాసింది అని మాలిక అనే లేడి జర్నలిస్టుని రేప్ చేసి చంపేశాడు. రాష్ట్రవ్యాప్తంగా ఆదిత్య పట్నాయక్ తన అనుచరులను నియమించుకున్నాడు. ఏ పనైనా సరే లంచం ఇస్తేనే చెయ్యడం, లేకపోతే చేసేది లేదు. గట్టిగా ఎవరైనా ఎదురు తిరిగితే కొట్టడం, కొన్ని సందర్భాలలో చంపేయడం చేసేవాడు. ఓ చోట డ్యామ్ కడుతున్న ప్రదేశంలో ముంపు బారిన పడిన గ్రామాలకు కేంద్రప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడానికి అంగీకరించింది. ముంపు గ్రామాలు మొత్తం 39. రమారమి 5 వేల మంది రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. కేంద్రప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు రెండువేల కోట్ల రూపాయల్ని ముంపు గ్రామాల బాధితులకు నష్టపరిహారం కింద ఇచ్చింది. దానిని చెల్లించడానికి ఆదిత్య పట్నాయక్ అడ్డుపడ్డాడు. రైతు నాయకులతో మాట్లాడి నామమాత్రపు నష్టపరిహారం ఇస్తాము, రైతులందరినీ మీరు ఒప్పించండి అని చెప్పాడు. లక్ష రూపాయలు ఇవ్వాల్సిన చోట పదివేలు మాత్రమే ఇస్తానని సంతకం మాత్రం లక్షరూపాయలు తీసుకున్నట్లు ఉండాలని తేల్చి చెప్పాడు. రైతు నాయకులు అంగీకరించలేదు. ఉద్యమం లేవదీశారు. ప్రతిపక్షాలు మండిపడ్డాయి. మొత్తం రైతు నాయకులు ఎంతమంది ఉన్నారో కనుక్కోమని ఆదిత్య పట్నాయక్ తన అనుచరులకు చెప్పాడు. మొత్తం తొమ్మిది మంది. ఆ తొమ్మిది మందిని పిలిచి నేను చెప్పిన దానికి ఒప్పుకోండి, ఒక్కొక్కరికి పదిలక్షలు ఇస్తాను అన్నాడు. అందులో ఐదుగురు రైతు నాయకులు ఒప్పుకోలేదు. మేము కోర్టులోనే తేల్చుకుంటామని వెళ్ళిపోయారు. మిగిలిన నలుగురు రైతు నాయకులు ఆదిత్య పట్నాయక్‌తో లాలూచిపడి తలా ఇరువై లక్షలు తీసుకునేందుకు అంగీకరించారు. రైతులతో మేము సంతకాలు చేయిస్తామని హామీ ఇచ్చారు. వాళ్ళు ఇంకొక మాట కూడా చెప్పారు, మిగిలిన ఐదుగురు రైతు నాయకులు రైతులను రెచ్చగొడతారని వాళ్ళను అదుపుచేసే బాధ్యత మీదేనని స్పష్టంగా చెప్పారు. సరే అవన్నీ నేను చూసుకుంటానని చెప్పాడు ఆదిత్య పట్నాయక్. ఆదిత్య పట్నాయక్ తన సన్నిహితులలో ముఖ్యమైన వాళ్లని పిలిపించాడు. ఐదుగురు రైతునాయకుల గురించి వివరంగా చెప్పాడు. వారంరోజుల తరువాత వీళ్ళెవరూ బతికి ఉండకూడదు. వాళ్ళు బ్రతికారంటే మీరు చచ్చారే అని ఆదేశాలు జారీ చేశాడు. ఇతని అనుచరవర్గం రంగంలోకి దిగింది. ఐదుగురు రైతునాయకులని మూడు రోజుల్లో పట్టుకున్నారు. వాళ్ళను కిడ్నాప్ చేసి ఒరిస్సాలోని ఒక మారుమూల అటవీ ప్రాంతంలో చెట్లకు కట్టి కాల్చిపారేశారు. శవాలు గుర్తుపట్టకుండా పెట్రోలు పోసి తగలబెట్టారు. ఆ తరువాత అడ్డుచెప్పేవాళ్ళు లేకపోవడంతో కేంద్రప్రభుత్వం ఇచ్చిన రెండువేల కోట్లలో ఐదువందల కోట్లు రైతులకు పంచి 1500 కోట్లు మింగేశాడు ఆదిత్య పట్నాయక్. ఈ విషయం ఎలాగో బయటపడింది. పత్రికల్లో వ్రాయడానికి ఎవరికీ ధైర్యం చాలలేదు. ముఖ్యమంత్రికి జరిగిన విషయమంతా ఇంటలిజెన్స్ వర్గాలద్వారా తెలిసింది. ఆయన వెంటనే ఏసిబి విచారణకు ఆదేశించాడు. రణధీర్ వర్మ రంగంలోకి దిగాడు. అన్నిరకాల వివరాలు సేకరించాడు. చెల్లించినవి ఐదువందల కోట్లేనని రుజువులు, సాక్షాలతో సహా పట్టుకున్నాడు. నిద్రాహారాలు మాని ఈ కేసు కోసం శ్రమించాడు. అతని పక్కనే ఉన్న డ్రైవర్ ప్రకాష్ అన్నీ గమనిస్తూనే

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

ఉన్నాడు. రైతులను కాల్చి చంపిన ప్రదేశానికి వెళ్ళి అక్కడ ఆధారాలు సంపాదించాడు రణధీర్ వర్మ. చనిపోయిన ఐదుగురు రైతునాయకుల కుటుంబాలు విపరీతంగా ఏడ్చారు. వాళ్ళ వేదనరోదనలు రణధీర్‌ను ఎంతగానో ప్రభావితం చేశాయి. 1500 కోట్లు ఎక్కడెక్కడ దాచింది తెలుసుకున్నాడు. కరెన్సీ, బంగారం, వజ్రాలు, రత్నాలు – ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, మద్రాసు అనేక పట్టణాలలో ఉన్న ఇళ్ళు, అపార్ట్‌మెంట్స్, ఖాళీస్థలాలు, కమర్షియల్ కాంప్లెక్సులు, సినిమాహాళ్ళు, వేల ఎకరాల భూమి అన్నీ పట్టుకున్నాడు. వెయ్యికోట్లు ఇస్తాను వదిలెయ్యి అన్నాడు ఆదిత్య పట్నాయక్, నన్ను కొనే డబ్బులు నీ దగ్గర లేవులే అన్నాడు రణధీర్ వర్మ. రాష్ట్రమంతా సంచలనమైంది ఈ వార్త. ఎ.సి.బి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు, ఆదిత్య పట్నాయక్‌కు 14 రోజులు రిమాండ్ విధించారు, తరువాత బెయిల్ మీద బయటకు వచ్చాడు. ఇతనికి తప్పకుండా శిక్షపడుతుందని నమ్మకంతో ఉన్నాడు రణధీర్ వర్మ. ఎం జరిగిందో ? ఏమో ఆదిత్య పట్నాయక్ మీద ఉన్న కేసుని ఉపసంహరిస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఆ జీవో తీసుకుని ముఖ్యమంత్రిని కలిశాడు, ఆదిత్య పట్నాయక్ చేసిన హత్యలతో సహా అన్ని విషయాలు రుజువులతో సహా ముఖ్యమంత్రికి చూపించాడు. కేసు ఉపసంహరించడం సరికాదు, ఈ కేసు విచారణ జరగాలి అని పట్టుబట్టాడు. ఈ కేసు విచారించడానికి మంత్రిమండలి అంగీకరించడం లేదు ఈ విషయంలో నేనేమీ చేయలేను అని తేల్చిచెప్పాడు ముఖ్యమంత్రి. రణధీర్ వర్మ రాజీనామా చేసి బరంపూర్ వెళ్ళిపోయాడు. వెయ్యి రూపాయలు, రెండు వేలు, ఐదు వేలు, వంద రూపాయలు లంచాలు తీసుకున్నవాళ్ళు జైళ్ళలో మగ్గుతున్నారు, వాళ్ళ భార్యాబిడ్డలు అడుక్కుతింటున్నారు, వేల కోట్లు కొల్లగొట్టిన ఆదిత్య పట్నాయక్ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్నాడు. అన్నిటికంటే రణధీర్ వర్మను బాధించింది ఐదుగురు రైతు నాయకులను చంపించిన సంఘటన. డ్రైవర్ ప్రకాష్ వచ్చి రణధీర్ బరంపూర్‌లో కలిసాడు. రకరకాల విషయాలు ఓ వారంపాటు మాట్లాడుకున్నారు. రణధీర్ తనప్లాన్ చెప్పాడు ప్రకాష్‌కు, ప్రకాష్ మీరు వద్దు నేనే చేస్తాను అన్నాడు. అంతటితో సంభాషణ ముగిసింది. అది భువనేశ్వర్ ఒరిస్సా రాజధాని. మధ్యాహ్నం 12 గంటలకు రోడ్డుమీద పెద్దగా జనసంచారం లేదు. ఆదిత్య పట్నాయక్ కారు డ్రైవ్‌చేసుకుంటూ ఒక చేత్తో సిగరెట్ కాలుస్తూ మెల్లిగా డ్రైవ్ చేస్తున్నాడు. ఇక ఎదురుగుండా చాలా దూరంలో ఓ లారీ వస్తుంది. ఆ లారీలో డ్రైవింగ్ సీట్‌లో ప్రకాష్ కూర్చొని డ్రైవ్ చేస్తున్నాడు. పక్కనే రణధీర్ వర్మ నల్లచొక్కా, నల్లప్యాంటు వేసుకుని కూర్చున్నాడు. ప్రకాష్ బాగా తాగి ఉన్నాడు, అయినా కంట్రోల్‌లోనే ఉన్నాడు. అశోక్‌లైలాండ్ లారీ వేగం పుంజకుంది. వేగం మరింత ఎక్కువైంది. అక్కడెవరో వ్యక్తి ప్రకాష్‌కి సిగ్నల్ ఇచ్చాడు. ప్రకాష్ లారీని ఇంకా స్పీడ్‌గా నడుపుతున్నాడు. నడుపుతూ నడుపుతూ రాంగ్ రూట్లోకి వెళ్ళి ఆదిత్య పట్నాయక్ నడుపుతున్న కార్‌ని బలంగా గుద్దేశాడు. పట్నాయక్ కారు మూడు పల్టీలు కొట్టి కిందపడింది. కారు ధ్వంసమైంది. ఆదిత్య పట్నాయక్ చితికిపోయిన రక్తపుముద్దలగా అయిపోయాడు. అతని ప్రాణాలు పోయాయని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పోలీసులు వచ్చారు, తాగి డ్రైవ్ చేసిన ప్రకాష్‌ని అరెస్టు చేశారు, ఆదిత్య పట్నాయక్ మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శని ఎప్పుడూ ధర్మం వైపే ఉంటాడు. ఆ ధర్మాన్ని రక్షించడానికి కొన్ని సందర్భాలలో అధర్మమార్గంలో కూడా వెళ్తాడు. ఆయనకు కావల్సింది సత్యమేవ జయతే.



# నడిచే దైవం
# జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామి

జగద్గురు చంద్రశేఖరేంద్ర సరస్వతి (మే 20, 1894 – జనవరి 8, 1994) కంచి కామకోటి పీఠం యొక్క జగద్గురు పరంపరలో 68వ వారు. పరమాచార్య మహాస్వామి మున్నగు పేర్లతో భక్తులు పిలిచేవాళ్ళు, ప్రార్థించేవాళ్ళు. "ధర్మాచరణకు ముఖ్యంగా కావల్సింది శ్రద్ధ" అంటారు స్వామి. మహాస్వామి సంకల్ప బలంతో ఈ పని ఫలాన సమయానికి పూర్తి కావాలంటే అయి తీరుతుంది. స్వామి దక్షిణ తమిళనాడులోని దక్షిణ ఆర్కాట్ జిల్లాలోని విల్లుపురం గ్రామం నందు ఒక స్మార్థహోయసాల కర్ణాటక బ్రాహ్మణ కుటుంబంలో మే 20, 1894 నాడు అనూరాధ నక్షత్రంలో, సింహలగ్నంలో జన్మించాడు. వీరి తల్లిదండ్రులు శ్రీమతి మహాలక్ష్మి – శ్రీ సుబ్రహ్మణ్య శాస్త్రిగార్లు. వీరికి చిన్నతనంలో పెట్టబడిన పేరు స్వామినాథన్. జిల్లా విద్యాధికారిగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్య శాస్త్రిగారికి స్వామివారు రెండవ అబ్బాయి. వారి ఇలవేల్పు కుంభకోణం దగ్గరలోనున్న స్వామిమలై ఆలయం. ప్రధాన దేవత స్వామినాథుని పేరుమీదుగా బాలుడికి స్వామినాథన్ అని నామకరణం చేశారు. ఆర్కాట్ అమెరికన్ మిషన్ ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం ఆరంభించారు. చురుకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నారు. స్వామి వారికి 1905లో ఉపనయనం జరిగింది. ఆ బాలుడు 13వ ఏటనే సన్యాస దీక్ష పుచ్చుకుని, కంచి కామకోటి పీఠం అధిష్ఠించారు. చంద్రశేఖర సరస్వతి కేవలం పీఠాధిపతులే కాక వారిలో ఒక రాజకీయవేత్త, చారిత్రక పరిశోధకుడు, ఒక శాస్త్ర ప్రభోదకుడు, జ్యోతిష్య శాస్త్రవేత్త, ఆధ్యాత్మికతరంగాన్ని ఎన్నింటినో దర్శించవచ్చు. నిండు నూరేళ్ళు విలక్షణమైన జీవితాన్ని గడిపి పాదచారియై, దేశమంతా సంచరిస్తూ ధర్మ ప్రభోదాలు చెప్పి, అనేక దివ్యశక్తులను ప్రదర్శించి, సనాతన ధర్మ పునరుద్ధరణకై జీవితాన్ని అంకితం చేసిన మహాపురుషులు స్వామి. ఈయన "నడిచే దేవుడి"గా ప్రసిద్ధికెక్కారు. స్వామి ఓ సారి తమిళనాడులోని చిదంబరం సమీపంలో ఆనందతాండవ పురంలో ఒక మూగబాలుడికి మాటలు రప్పించారు. స్వామి మతాతీతుడు. 1926లో కారంబుక్కుడు నుండి కుదుక్కోటకు వెళ్ళే దారిలో గుంపులు గుంపులుగా ప్రజలు తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. వారిలో మహ్మదీయులూ ఉన్నారు. అలా ఓ మహ్మదీయుడు స్వామి పల్లకి మోశాడు. స్వామి అతనిని దగ్గరకు పిలిచి క్షేమం అడిగాడు. ఆ భక్తుడు ఆచార్యులవారి రూపంలో నా కళ్ళకు 'అల్లా' కనిపించాడన్నాడు. మహాపురుషులు మతాతీతులు కదా, భారతరాజ్యాంగం మతాన్ని "ప్రాథమిక హక్కు"గా గుర్తించడానికి శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారే కారణమని ఆ దేశంలో చాలామందికి తెలియదు. ఈ దైవాంశసంభూతుడు అపరమహేశ్వరుడు తాను అనుకున్న కార్యక్రమాన్ని నెరవేర్చడానికి అనుకూలమైన సమయాన్ని, గ్రహగతులను ఎన్నుకొన్నారు. స్వామివారిది

| | | | |
|---|---|---|---|
| రా శు | | బు ర గు | |
| కు | రాశిచక్రము | | |
| | | | ల |
| | చం | గు | కే శ |

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

సింహలగ్నం. సింహలగ్న వశాత్తు ద్వితీయంలో శనికేతువులు ఉన్నారు. ఈ రెండు గ్రహములు సన్యాస ఆశ్రమానికి కారణమైనవి. మూడవ స్థానంలో ఉన్న గురుగ్రహం వల్ల భగవంతున్ని పిలిచే శక్తి కలిగి ఉన్న మంత్రానుష్టానపరుడుగా తెలియజేస్తుంది.

సప్తమంలో ఉన్న కుజుడు సన్యాస ఆశ్రమానికి బలాన్ని చేకూరుస్తూ పట్టుదల, సంకల్పం, ప్రజాకర్షణ, ఎదురులేని ఆధ్యాత్మికశక్తికి అనేక విషయాలపట్ల వాదప్రతివాదలకు సమర్థుడైన వ్యక్తిగా నిలబడటానికి కారకుడయ్యాడు. అష్టమంలో ఉచ్ఛస్థితిలో ఉన్న శుక్రుడు రాహువుతో కలిసి యుండి ప్రపంచప్రఖ్యాతికి కారణమయ్యాడు. మంత్రకారకుడైన రాహువు మంత్రసిద్ధికి కారకుడైన కేతువు ఈయన జాతకంలో సంపూర్ణ బలం కలిగి ఉన్నాడు. దశమ స్థానంలో ఉన్న లగ్నాధిపతి అయిన రవి, అష్టమాధిపతి అయిన గురువుతో కలిసి ద్వితీయ లాభాధిపతి అయిన బుధుడుతో కూడా కలిసి చంద్రగ్రహ వీక్షణ కలిగి యున్నాడు. రవిచంద్రుల సమసప్తక స్థితి, చంద్రలగ్నవశాత్తు సప్తమంలో గురువు, సప్తమంలో బుధుడు, సప్తమంలో రవి ఈ గ్రహస్థితి కారణజన్ముడని జ్యోతిష్యశాస్త్రంలో ఓనమాలు నేర్చుకున్నవారు కూడా చెప్తారు. ఈ రకమైన గ్రహస్థితి వల్ల అపారమైనటువంటి మేధస్సు, ఛతుస్సాగరపర్యంత ప్రఖ్యాతి, రవిచంద్రులు ఉన్నంత వరకూ ఈయన చరిత్ర వెలిగిపోతుందని, మహోజ్వలంగా ప్రకాశిస్తుందని గ్రహగతులు స్పష్టం చేస్తున్నాయి. స్వామి భారత స్వాతంత్ర్యాన్ని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఉద్యమాన్ని సమర్థించారు. గాంధీజీ విదేశీ వస్త్ర బహిష్కరణకు పిలుపునిచ్చిన నాటినుండి స్వామి స్వయంగా ఖద్దర్‌నే ధరించారు. భారతరాజ్యాంగం ద్వారా మన మతాన్ని కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యం. ఇది ఎంతమాత్రం ఉపేక్షించవలసిన విషయం కాదు అని స్వామి తన భక్తులను హెచ్చరించాడు. రాజ్యాంగ నిర్మాణానికి, బ్రిటిష్ ప్రభుత్వం రాయబారీ వర్గాన్ని భారత్‌కు పంపింది. తాతాచారి అనే పెద్దకు బ్రిటిష్ వాళ్ళ నుండి ఆహ్వానం వచ్చింది. మతసంస్థలకు రాజ్యాంగ రక్షణ అవసరమన్న స్వామివారి ఆశయాన్ని రాయబారీవర్గంలో ప్రముఖుడైన సోరెన్‌సన్‌కు వివరించారు. స్వామి ఒక్క క్షణం ధ్యానంలో మునిగి ఆ తర్వాత మతాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణిస్తూ చట్టం చేయాలని కోరుతూ వినతిపత్రం తయారుచేయమని భక్తులను ఆదేశించారు. తరువాత భక్తులు ఢిల్లీ వెళ్ళి సోరెన్‌సన్‌కు విజ్ఞాపణ పత్రం అందించడం జరిగింది. ఆ విధంగా స్వామికృషి వల్ల, ఆశీస్సుల వల్ల మతాన్ని ప్రాథమిక హక్కుగా పరిగణిస్తూ చట్టం చేయటం జరిగింది. జనవరి 8 1994న స్వామి శివసాన్నిధ్యం చెందారు.

## సుగంధసిద్ధ గంధాక్షితలు

ఇవి సర్వదేవతా ప్రీతికరమైనవి. పూజలలో, శుభకార్యాలలో ఉపయోగించదగిన విశిష్టమైన అక్షింతలు. ఇవి మామూలు అక్షింతలు కన్నా శుభప్రదమైనవి. మహాభారతంలో అర్జునుడు పాశుపతాస్త్రాన్ని, కర్ణుడు నాగాస్త్రాన్ని ఈ అక్షింతలతో పూజించారు. పవిత్రమైన దేవతావృక్షాల బెరడుతో సుగంధద్రవ్యాలతో ఈ అక్షింతలు యజ్ఞశాలలో తయారు చేస్తారు. ఏ దేవతకైనా, ఏ దేవునికైనా ఈ అక్షింతలతో పూజించిన మంచి ఫలితాలు సంప్రాప్తిస్తాయని శాస్త్రకారుల ప్రభోదం.

**www.mulugu.com** చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

## దశాబలం – రాజయోగం 9977412

గురుదశలో తిరస్కరించబడిన ఆ గాయకుడు శని మహర్దశలో ఎలా అవకాశాలు వచ్చాయి ? రవి మహర్దశలో రికార్డింగ్‌కి సూట్ కాని ఆమె గొంతు శుక్ర మహర్దశలో అదే గొంతు కోట్లమందికి ఎలా నచ్చింది ? స్టూడియోలో అడుగుపెడితే కాళ్ళు విరగ్గొడతామని తిరస్కరించబడ్డ ఆ అమర్‌నాథ్ కెమెరాకు ఫేస్ సూట్ కాదని అవమానించబడ్డ అమర్‌నాథ్, గురు మహర్దశలో నానా కష్టాలు పడి శని మహర్దశ రాగానే స్టార్ హీరో ఎలా అయ్యాడు ? హీరోయిన్‌గా పనికిరావని గ్రూప్ డ్యాన్సర్‌గా పనికొస్తావని కేతు మహర్దశలో అవమానించబడ్డ అనుష్క కేతు మహర్దశలో బుధుడి అంతర్ధశ రాగానే మూడు భాషల్లో హీరోయిన్‌గా ఎలా రాణించింది ? స్టార్ హీరోయిన్ ఎలా అయ్యింది ? ఇవన్నీ గ్రహగతులు ఇచ్చేటటువంటి ప్రతికూల, అనుకూల ఫలితాలు.

నిఖిల్ ఓ పేదకుటుంబంలో పుట్టాడు, చదువులేదు. చిన్నప్పటి నుండి సినిమా పిచ్చి. నాటకాలు డైరెక్ట్ చేశాడు. అందరి మెప్పు పొందాడు. సినిమా డైరెక్టర్‌గా ప్రయత్నాలు చేశాడు. ఐదు సంవత్సరాలు డైరెక్టర్లందరి దగ్గరికీ తిరిగాడు. నన్ను అసిస్టెంట్ డైరెక్టర్‌గా పెట్టుకోమని. శని మహర్దశలో రాహు అంతరంలో మాటల రచయితగా పరిచయమయ్యాడు. అందరితో మాటలు పడ్డాడు. తిరస్కరించబడ్డాడు, అవమానింపబడ్డాడు. ఉపవాసాలు ఉన్నాడు. పార్కుల్లో పడుకున్నాడు. నానాకష్టాలు పడ్డాడు. బుధ మహర్దశ రాగానే అర్జున్‌రావు అనే పెద్ద డైరెక్టర్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరాడు. సినిమాకి చాలా కష్టపడి పనిచేస్తున్నాడు. జీవితమంతా ఈ సినిమాపైనే ఆధారపడి ఉందని సర్వశక్తులు దారపోస్తున్నాడు. ఇంతలో స్టార్ డైరెక్టర్ అర్జున్‌రావుకి జీర్ణకోశ వ్యాధి వచ్చింది. లివర్ తీసెయ్యాలన్నారు. వైద్యం నిమిత్తం అమెరికా వెళ్ళాడు. అక్కడ రెండు నెలలు హాస్పటల్‌లో ఉండి మరణించాడు. నిర్మాత పాండురంగారావు కష్టాల్లోపడ్డాడు. అన్నివైపుల నుండి డబ్బులకోసం ఒత్తిడి ప్రారంభమైంది. అంతకుముందు తీసిన సినిమా హిట్ అయ్యింది. డబ్బులు బాగానే వచ్చాయి. ఏం చెయ్యాలో తోచక అసిస్టెంట్ డైరెక్టర్ నిఖిల్‌ని తీసుకుని వాళ్ళ భార్యతో సహా నా దగ్గరకు వచ్చాడు. నాతో మాట్లాడదానికి కొంచెం మొహమాట పడుతున్నాడు. ఎందుకంటే అంతకుముందు తీసిన సినిమాకు నేనే ముహూర్తం పెట్టి విజయ హోమం చేశాను. సినిమా హిట్ అయిన తర్వాత నాకు ఫోన్ చేయలేదు, సినిమా హిట్ అయ్యిందని చెప్పలేదు. కనీసం సినిమా చూశారా ? అని కూడా అడుగలేదు. సినిమా ప్రివ్యూ షోకి నన్ను ఆహ్వానించలేదు. ఎంతోమంది జాతకాల కోసం వస్తుంటారు, పోతుంటారు. ఇలాంటివి నేనసలు పట్టించుకోను. నాకు సినిమాలు చూసే ఓపికా లేదు, సినిమాకు వెళ్ళే వయసూ కాదు. జరిగిందంతా పాండురంగారావు చెప్పాడు. పాండురంగారావు జాతకం పరిశీలించాను, పక్కన పెట్టాను. వాళ్ళ ఆవిడ జాతకం చూశాను, జాతకం చాలా బాగుంది. అసిస్టెంట్ డైరెక్టర్ నిఖిల్ జాతకం కూడా చూశాను, అతడి జాతకంలో బ్రహ్మయోగం ఉంది. బుధుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. ఇతనికి గొప్ప భవిష్యత్తు ఉందని గ్రహించాను. అదే విషయం చెప్పాను. మీ ఆవిడ నిర్మాతగా, నిఖిల్ డైరెక్టర్‌గా సినిమా తీస్తే బాగుంటుంది అని చెప్పాను. ఇంతలో వాళ్ళ ఆవిడ పరమ్‌జ్యోతి లక్ష్మీ గారు తన మనసులో

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

ముహూర్తానికి లక్ష రూపాయలు, తొమ్మిది లక్షలు పెట్టి హోమం చేశాడు. ఆ తరువాత స్వామీజీ పారిపోయాడు. తర్వాత ఇదిగో ఈ గతి పట్టిందండి. అన్నీ విన్నాను, ముహూర్తం నిర్ణయించాను. కొత్త టైటిల్, కొత్త ప్రొడక్షన్, కొత్త ముహూర్తం నిర్ణయించడం చకచక జరిగిపోయాయి. డైరెక్టర్‌గా నిఖిల్ రాణించగలడంటారా ? అన్నాడు పాండురంగారావు గారు. ఈ సినిమా తరువాత నిఖిల్ కాల్షిట్లు నీకు దొరకవు. దీనిని బట్టి అర్థం చేసుకో అని చెప్పాను. చిన్న చిన్న స్టార్స్‌తో పెద్దఖర్చు లేకుండా నిఖిల్ డైరెక్షన్‌లో సినిమా పూర్తయ్యింది. సినిమా సూపర్ హిట్ అయ్యింది. టీవీ ఛానల్స్ వాళ్ళు ఈ సినిమా రైట్స్ కొనుక్కోవడానికి ఆరు కోట్లు ఖర్చు పెట్టారు. డైరెక్టర్ ప్రతిభ సినిమాలో ప్రతి కోణంలో కనబడిందని ప్రజలు ఆకాశానికి ఎత్తారు. అప్పటినుండి నిఖిల్ వెనక్కి తిరిగి చూసుకోలేదు. సూపర్‌డైరెక్టర్‌గా కొనసాగిపోతున్నాడు. మంచి ఫలితాలు రావాలంటే మంచి పనులు చేయాలి. నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఎదుటివాళ్ళ ట్రాక్ రికార్డు తెలుసుకోవాలి. అవకాశవాద మనస్తత్వంతో ప్రవర్తిస్తే తప్పకుండా చేదు అనుభవాలు ఎదురవుతాయి.

శ్లో॥ ప్రియంగు కలికాశ్యామం । రూపేణ ప్రతిమం బుధం ।
సౌమ్యం సత్వ గుణోపేతం । తం బుధం ప్రణమామ్యహమ్ ॥


ముందుగానే తెలిపిన ములుగు సిద్ధాంతి

శంభో మహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు 2016-2017
జరగబోవు సంఘటనలు

Gantala Panchangam, 2016 to 2017 Page No- 281

◆ శ్రీ నవాజ్ షరీఫ్ జాతకం బాగాలేదు.

2016 – 2017 పంచాంగ పఠనంలో, పంచాంగంలో తెలియజేసారు.

శంభోమహాదేవ
నవగ్రహ సంచార భాష్యాలు - 2017-2018
జరగబోవు సంఘటనలు

Gantala Panchangam, 2017 to 2018 Page No- 260
Pedda Panchangam, 2017 to 2018 Page No- 176

❖ పాకిస్థాన్ ప్రధాని నవాజ్‌షరీఫ్ జాతకం బాగాలేదు, గ్రహగతులు వ్యతిరేకంగా ఉన్నాయి.

సాక్షి

పాక్ ప్రధాని షరీఫ్‌పై వేటు

ఎంపీగా, ప్రధానిగా అనర్హుడిగా ప్రకటించిన పాక్ సుప్రీంకోర్టు

■ రాజకీయ అస్థిరతకు మారుపేరైన పాకిస్తాన్‌లో మరోసారి సంక్షోభం తలెత్తింది. తప్పుడు వివరాలతో రాజ్యాంగాన్ని మోసగించిన పాకిస్తాన్ ప్రధాని నవాజ్ షరీఫ్ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగేందుకు అనర్హుడని ఆ దేశ సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఆయన ప్రధాని పదవికి కూడా అనర్హుడయ్యారు. పదవీకాలం ముగియకుండానే ప్రధాని పదవి నుంచి షరీఫ్ అర్థంతరంగా తప్పుకోవడం ఇది మూడోసారి. - 8లో

ఈనాడు

పాక్ ప్రధాని షరీఫ్‌పై వేటు

- నిజాయతీ లోపించింది
- అవినీతికి పాల్పడ్డారు
- రాజ్యాంగాన్ని ఉల్లంఘించారు
- పదవిలో ఉండేందుకు అనర్హుడు
- తీర్పు ప్రకటించిన సుప్రీంకోర్టు

THE HANS INDIA

PANAMAGATE VERDICT

PAK SC OUSTS SHARIF

A 3-time PM who never completed his tenure

Brother Shehbaz to succeed Nawaz as Pakistan PM

నమస్తే తెలంగాణ

పాక్‌లో పదవి ఊడిన నవాజ్ షరీఫ్

శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థాన ఆస్థాన సిద్ధాంతిలో సుప్రీంకోర్టు తీర్పు ఫలితం
ములుగు రామలింగేశ్వర వరప్రసాదు సిద్ధాంతి

Courtesy by
Sakshi, Eenadu, Hansindia
Namastetelangana, epaper
Dt- 29-07-2017

శంభోమహాదేవ

## శుక్రుడు, శని అనుకూలంగా లేకపోతే ఇలాంటి సంఘటనలు జరుగుతాయి

ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్నారు నలుగురు స్నేహితులు. ఆ నలుగురు రాగిణి, ప్రవీణ్, ప్రసాద్‌రావు, మాణిక్యబాబు. రాగిణిని ఒక్క ప్రవీణ్ తప్ప మిగిలిన ఇద్దరు ప్రసాద్‌రావు, మాణిక్యబాబు అంటిపెట్టుకుని ఉండేవాళ్ళు. అలా కాలక్రమంలో ప్రసాద్‌రావు ఓ రోజు రాగిణితో తన మనసులో మాట చెప్పాడు. మన పెళ్ళికి ఇంట్లోవాళ్ళను ఒప్పించాను. నేను నిన్ను ప్రేమిస్తున్నాను. నువ్వు లేనిదే బ్రతకలేనని చెప్పాడు. రాగిణి ఒకే మాట చెప్పింది మనది పవిత్రమైన స్నేహం, స్నేహాన్ని స్నేహంగానే చూడు. పెళ్ళికీ, స్నేహానికి లింకు పెట్టకు అని చెప్పింది. అయినా ప్రసాద్‌రావు వినలేదు. ప్రతిరోజు మెసెజ్‌లు పంపేవాడు, ఫోన్ చేసి విసిగించేవాడు. ఇలా కొంతకాలం గడిచింది. ప్రసాద్‌రావు జాతకంలో శని మహర్దశ నడుస్తోంది. రాగిణి జాతకంలో శుక్ర మహర్దశ నడుస్తోంది. మాణిక్యబాబుకు రాహు మహర్దశ నడుస్తోంది. ప్రవీణ్ జాతకంలో రవి మహర్దశ నడుస్తోంది. ఓ రోజు మాణిక్యబాబు అమాంతంగా వచ్చి రాగిణి చేతులు పట్టుకున్నాడు. చాలా కష్టపడి మా ఇంట్లోవాళ్ళను ఒప్పించాను, మనిద్దరం పెళ్ళి చేసుకుందాము, నేను కోటీశ్వరుడిని ఆ విషయం నీకు కూడా తెలుసు. నీవు నా జీవితంలోకి రా. ఇద్దరం కలిసి పెళ్ళి చేసుకుని హాయిగా జీవనం గడుపుదాము. రాగిణి మళ్ళీ అదే మాట చెప్పింది. స్నేహానికి పెళ్ళికి లింకు చేయద్దు, పవిత్రమైన స్నేహాన్ని పవిత్రంగానే ఉంచుదాము, ఇంకెప్పుడు నా ముందు ఇలాంటి మాటలు మాట్లాడకు అని స్పష్టంగా చెప్పింది. ప్రవీణ్, మాణిక్యబాబుకి, ప్రసాద్ రావుకి హితబోధ చేశాడు. రాగిణి ఎంతో ఉన్నతమైన మనిషి, మనతో స్నేహం చేస్తుంది కానీ మనల్ని ప్రేమించడం లేదు. ఇప్పటికైనా గతం మరిచిపోయి రాగిణిని స్వంత చెల్లెలుగా భావిద్దాము, రాగిణి ఎక్కడున్నా, ఎలాగున్నా సంతోషంగా ఉండాలని మనం కోరుకుందాము అన్నాడు ప్రవీణ్. వీళ్ళు కూడా సరేనన్నారు. ఆ మరుసటి రోజు రాగిణి టీవీ చూస్తుంటే అమెరికాలో ఒక ఉన్మాది కాల్పుల వల్ల తన బావ వేణు చనిపోయాడని తెలిసింది. ఆ వార్త విన్నవెంటనే రాగిణి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు ఆత్మహత్యకు కారణాలు వెతికారు. ప్రసాద్‌రావు, మాణిక్యబాబు పంపించిన మెసెజ్‌లు చూశారు. వీళ్ళ ప్రేమ పోరు వల్లనే రాగిణి ఆత్మహత్య చేసుకుందని భావించి కేసు నమోదు చేసి, కోర్టులో హాజరుపరిచారు. కోర్టువారు 14 రోజుల రిమాండ్ విధించారు. కేసు నడుస్తుంది. గ్రహగతులు బాగాలేనప్పుడు జాతకాన్ని పరిశీలించుకొని ఏ పనైనా చేయాలి. లేకపోతే ఫలితాలు ఇదేవిధంగా ఉంటాయి.

మీరు మరిన్ని జరగబోవు సంఘటనలు
తెలుసుకోవాలంటే శుభతిథి పెద్ద పంచాంగము
మరియు **WWW.MULUGU.COM** చూడండి.

## ధనయోగం

గ్రహగతులు బాగుంటే రాత్రికి రాత్రి కోటీశ్వరులు అయినవారు ఉన్నారు, రాత్రికి రాత్రి బిచ్చగాళ్ళు అయినవాళ్ళూ ఉన్నారు. ఓ రోజు నా సన్నిహిత మిత్రుడు ధనుంజయ్ రెడ్డి, సుజాత అనే దంపతులను తీసుకుని వచ్చాడు. వాళ్ళ పరిస్థితి చెప్పి వాళ్ళకు ఏదైనా ఉద్యోగం ఇప్పించమని అడిగాడు. నేను జాతకాలు చూసి చెప్పాను. ఉద్యోగం ఇప్పించడం పెద్ద పనేమీ కాదు, మా ఇంట్లోనే కంప్యూటర్ జాతకాలు వేస్తే చాలు, విషయం ఏమిటంటే ఆరు నెలల తరువాత సుజాత జాతకంలో ఏకాదశంలో ఉన్న కుజ దశ రాబోతుంది. ధనుంజయ్ రెడ్డి జాతకంలో వ్యాపార కారకుడైన కుజుడు ఉచ్ఛస్థితిలో ఉన్నాడు. పైగా వర్గోత్తమాంశలో ఉన్నాడు. వీళ్ళకు ఉద్యోగ అవసరం రానేరాదు. ఈ ఆరు నెలల్లో ముఖ్య నిర్ణయాలు ఏవీ తీసుకోవద్దని చెప్పాను. కాలం మెల్లిగా గడుస్తోంది. మార్పులు వస్తున్నాయి. ఓ రోజు ముఖ్య ప్రకటన వచ్చింది. హోమ్‌మంత్రి గారి ఆఫీస్ కోసం పెద్దమార్కెట్ సెంటర్‌లోని దుకాణాలను, మార్కెట్‌ను, మిర్చిబండి, ఇడ్లీ స్టాండు, అట్లు, పుణుగులు, దోశలు రోడ్డు ప్రక్కన ఉన్న అన్నీ బంకులను, కొట్లను తీసేస్తున్నామని జిల్లా కలెక్టర్ రణవీర్ ప్రకటన చేశారు. ట్రాఫిక్ అంతా వెనుకబజారు నుండే వెళ్ళాలని ఆదేశాలు ఇచ్చాడు. ఆ వెనుక బజారులోనే ధనుంజయ్ రెడ్డి స్వగృహం. ఇలా ఒక నెల గడిచింది. అన్నట్టుగానే అక్కడున్న షాపులన్నీ పీకేశారు. టిఫిన్ తినాలంటే ఐదు కిలోమీటర్లు వెళ్ళాలి. సుజాత అన్ని విషయాలు పేపర్‌లో చదివింది. తను స్వయంగా చూసి తెలుసుకుంది. ధనుంజయ్ రెడ్డికి ఓ రోజు జ్వరం వచ్చింది. కడుపులో మంటగా ఉంది సుజాత, రెండు ఇడ్లీలు తెచ్చిపెట్టవా? అని అడిగాడు. అలాగేనని సుజాత పదిమైళ్ళు తిరిగి రెండు ఇడ్లీలు తెచ్చిపెట్టింది. ధనుంజయ్ రెడ్డి ఇడ్లీ తిని నిద్రపోయాడు. నాలుగు రోజుల తర్వాత సుజాత భర్తకు తన మనసులోని మాట చెప్పింది, తన ఆలోచనా విధానం కూడా చెప్పింది. ఇద్దరూ సరేననుకున్నారు. ఇంటిముందు బజ్జీలు, పునుగుల దుకాణం పెట్టారు. జనం క్యూలో నిల్చున్నారు. చుట్టుప్రక్కల దుకాణాలు లేవు, పెట్టుకోవడానికి వీలు లేదు. బజ్జీల బండి హోటల్ అయ్యింది. ఇంటి వరండాలో ఇడ్లీలు, అట్లు, పుల్లట్లు, సాంబర్ ఇడ్లీ ప్లేట్ 25 రూ. రోజువారి ఖర్చులు పోనూ కనీసం రోజుకు ముప్పది వేలు మిగిలేవి. వాళ్ళ అదృష్టానికి, ఆనందానికి హద్దేమి ఉంది. గ్రహగతులు బాగుంటే ఇలాంటి అవకాశాలు కలిసివస్తాయి.

## ఐశ్వర్యనాగిని

మూడు చెంచాల పొడిని రాత్రిపూట నీళ్ళలో కలపాలి. దానిపై మూత ఉంచాలి. ఉదయాన్నే ఆ నీళ్ళను తులసి కోటలో గాని, చెట్లకు గాని, ఎవరు నడవని ప్రదేశంలో గాని పోయాలి. ప్రతిరోజు ఇదేవిధంగా చేయాలి. స్త్రీలు, పురుషులు ఎవరైనా ఉపయోగించవచ్చు. ఐశ్వర్యనాగిని పొడిని నీళ్ళలో వేసి గడపల దగ్గర, అన్ని దర్వాజాల దగ్గర, ప్రతిగదిలో ఏ మూలనైనా ప్రతిరోజూ చల్లాలి. చేతిరుమాలులో ఈ పొడిని వేసి, పర్సులో ఉంచాలి. చిన్నపొట్లం కట్టి జేబులో ఉంచుకోవాలి. వారానికి ఒకసారి ఐశ్వర్యనాగిని పొడిని మార్చాలి. పూజలలో కూడా దీనిని ఉపయోగించుకోవచ్చును. ఈ విధంగా చేయడం వల్ల ఐశ్వర్యనాగిని లక్ష్మీకటాక్షాన్ని ఇస్తుంది.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

## వివాహ కారకో శుక్రః

శుక్రుడు బాగుంటేనే ప్రేమ సఫలమయ్యేది. వివాహానికి కూడా కారకుడు శుక్రుడే. రాజు, చక్రపాణి, సరళ ఒకే కాలేజీలో చదువుకుంటున్నారు. చాలా స్నేహంగా ఉండేవాళ్ళు. ఒక రోజు మోహన్‌చంద్ అనే కోటీశ్వరుడు వీళ్ళ కాలేజీకి కోటి రూపాయలు విరాళం ఇచ్చాడు. ఆ సందర్భంగా కాలేజీ యాజమాన్యం మోహన్ చంద్‌ని పిలిచి సన్మానం చేశారు. విద్యార్థినీ విద్యార్థుల తరుపున ఒక మెమోంటోని సరళతో ఇప్పించారు. సరళను చూసినప్పటినుండి మనసు మనసులో లేదు. ఎలాగైనా ఈ అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని నిశ్చయించుకున్నాడు. వారం రోజుల తర్వాత సకుటుంబంగా సరళ వాళ్ళ ఇంటికి వచ్చేశారు. వాళ్ళ నాన్న శరత్‌చంద్ కూడా వచ్చాడు. శరత్‌చంద్ అంటే ఆ ఊళ్లో తెలియని వారు లేరు. ఆయనకు అన్నిరకాల వ్యాపారాలు ఉన్నాయి. అమెరికాలో రెండు సాఫ్ట్‌వేర్ కంపెనీలు, లండన్‌లో రెండు సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఉన్నాయి. మీతో సంబంధం కలుపుకోవాలని అనుకుంటున్నాము. మా అబ్బాయి మోహన్‌చంద్‌కి మీ అమ్మాయి సరళని ఇవ్వండి అన్నాడు శరత్‌చంద్. పెళ్ళి చేయడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అమ్మాయితో కూడా ఒక మాట చెప్పి మీకు ఫోన్ చేస్తామని చెప్పారు. సరళతో ఈ సంబంధం గురించి చెప్పారు. నేను పెళ్ళంటూ చేసుకుంటే రాజునే చేసుకుంటాను అని స్పష్టంగా చెప్పింది. అదే మాట మోహన్ చంద్‌కు చెప్పారు. మోహన్‌చంద్ రాజుని పిలిపించి సరళను మరిచిపోవాలని చెప్పాడు. ఎందుకు మరిచిపోవాలి అన్నాడు రాజు ఆవేశంగా. గతంలో నీ మీద, చక్రపాణి మీద ర్యాగింగ్ కంప్లైంట్ ఇచ్చారు పోలీస్ స్టేషన్‌లో. నేను చెప్పినట్లు వినకపోతే కేసు మళ్ళీ రీ ఓపెన్ అవుతుంది. నువ్వు జైలుకి వెళ్ళేవిధంగా నేను పరపతిని ఉపయోగిస్తాను. నా మాట వింటే అమెరికాలో మంచి ఉద్యోగం ఇస్తాను, మంచి సంబంధం కూడా వస్తుంది – ఆలోచించు అన్నాడు. రాజు జాతకంలో గురు మహర్దశలో రాహువు అంతర్దశ నడుస్తోంది. మోహన్‌చంద్ చెప్పిన విషయాలకు రాజు ఒప్పుకున్నాడు. మీ ఇష్టం సార్ మీరు చెప్పినట్లే చేస్తాను. మోహన్‌చంద్ లక్ష రూపాయలు రాజు చేతిలో పెట్టి టూ వీలర్ కొనుక్కోమన్నాడు. మూడు నెలల్లో వీసా, పాస్‌పోర్ట్, అపాయింట్‌మెంట్ ఆర్డరు చేతికి వచ్చాయి. రాజు అమెరికా వెళ్ళిపోయాడు. చక్రపాణి కూడా సరళను ప్రేమిస్తున్నాడని మోహన్‌చంద్‌కు అనుమానం వచ్చింది. ఏది ఏమైనా చక్రపాణి ఇక్కడ ఉండటం మంచిది కాదని నిర్ణయించుకున్నాడు. ఓ రోజు చక్రపాణిని పిలిపించి రాజుకు చెప్పినట్లే చెప్పాడు. చక్రపాణి ఎదురు తిరిగాడు. సరళను పెళ్ళి చేసుకుంటానని చెప్పి వెళ్ళాడు. వారం తరువాత చక్రపాణిని పోలీసులు అరెస్టు చేశారు. గంజాయి అమ్ముతున్నాడని అతని మీద అభియోగం. పోలీసు లాకప్‌లో ఉన్నాడు చక్రపాణి. మోహన్‌చంద్ వచ్చాడు. సరళను మరిచిపో నీకు లండన్‌లో ఉద్యోగం రెడీగా ఉంది. నీ చెల్లెలికి పెళ్ళి గ్రాండ్‌గా చెయ్యి, ఇరువై లక్షలు ఇస్తాను. మీ అమ్మకు ఆపరేషన్ చేయిస్తాను, సుఖంగా బ్రతుకు, లేకపోతే ఏడు సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష పడుతుంది అన్నాడు. చక్రపాణి జాతకంలో కుజ దశ నడుస్తోంది. మోహన్‌చంద్ జాతకంలో కేతు దశ నడుస్తోంది. తల్లికోసం, చెల్లి కోసం ఒప్పుకున్నాడు. తల్లి ఆపరేషన్ పూర్తయ్యింది. చెల్లెలి పెళ్ళి ఘనంగా జరిగింది. అనుకున్న పత్రాలన్నీ చేతికి వచ్చాయి. చక్రపాణి లండన్ వెళ్ళి ఉద్యోగంలో చేరాడు.

www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.

వీళ్ళిద్దరూ లండన్, అమెరికాలకు వెళ్ళారని సరళకు తెలిసింది. చక్రపాణిని పెళ్ళి చేసుకునే ఉద్దేశం సరళకు లేనే లేదన్న సంగతి మోహన్‌చంద్‌కు తెలియదు. రాజు మోసం చేశాడని సరళ గ్రహించింది. మోహన్‌చంద్‌తో వివాహం గురించి ఇంట్లో ఒత్తిడి ఎక్కువైపోయింది. రాజు ఫోన్ కూడా చేయడం లేదు. తను ఫోన్ చేద్దామంటే రాజు నెంబర్ లేదు. ఒక నెల తర్వాత వాళ్ళింట్లో వాళ్ళతో మాట్లాడి రాజు ఫోన్ నెంబర్ సంపాదించింది. ముందుగా రాజుకి ఫోన్ చేసింది. పెళ్ళి సంగతి ఏమిటి అని అడిగింది. నేను జీవితాంతం పెళ్ళి చేసుకోను, బ్రహ్మచారిగా ఉండిపోతానని చెప్పాడు రాజు. విధిలేని పరిస్థితిలో మోహన్‌చంద్‌తో వివాహానికి ఒప్పుకుంది సరళ. శుభలేఖలు వేయించారు, పంచుతున్నారు. శుభలేఖ ఇద్దామని రాజు ఇంటికి వెళ్ళింది. ఇంట్లో వాళ్ళ చెల్లెలు సుభద్ర తెప్ప ఇంకెవరూ లేరు. సుభద్రకు శుభలేఖ ఇచ్చింది. శుభలేఖ చూసి సుభద్ర బాధపడింది. మోహన్‌చంద్ చేసిన పనిని వివరంగా చెప్పింది. రాజు విషయం కూడా చెప్పింది. సరళ ఎంతగానో బాధపడింది. సరళ జాతకంలో శుక్ర మహర్దశలో శని అంతర్దశ నడుస్తోంది. "నా శరీర సౌందర్యాన్ని పొందడానికి మోహన్‌చంద్ ఇంత నీచానికి తెగిస్తావా" గుండెల్లో అగ్నిపర్వతాలు బద్దలయ్యాయి. ఎంతో బాధపడింది, వెక్కివెక్కి ఏడ్చింది. మోహన్‌చంద్‌కు గట్టిగా గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకుంది. పెళ్ళి ఏర్పాట్లు గ్రాండ్‌గా చేశారు మోహన్‌చంద్ తల్లిదండ్రులు. పెళ్ళి ఘనంగా జరుగుతుంది. చాలామంది ప్రముఖులు వచ్చారు. పెళ్ళి కూతురికి లక్ష రూపాయల చీర, పదిహేను లక్షల విలువైన వజ్రాల నెక్లెస్ ఇచ్చాడు మోహన్‌చంద్. అన్నింటినీ ధరించి అపర సౌందర్యంతో సరళ పెళ్ళిపీటల మీద వెలిగిపోతుంది. మోహన్‌చంద్ మొహం పౌర్ణమినాటి చంద్రునిలా వెలిగిపోతుంది. మంగలసూత్రధారణ జరిగింది. సరళ అంతకుముందే ఏర్పాటు చేసుకున్న గ్లాసులోని పాలను తాగేసింది. పెళ్ళి కార్యక్రమంలో అక్షింతల కార్యక్రమం జరుగుతుంది. ఇంతలో సరళ రక్తపు వాంతి చేసుకుని స్పృహ తప్పింది. ఒక్కసారిగా అక్కడి వాతావరణం మారిపోయింది. ఆగమేఘాల మీద వచ్చిన డాక్టర్ల బృందం సరళను పరీక్షించారు, చనిపోయిందని చెప్పారు. విషాద వాతావరణం ఏర్పడింది. సరళ చేతిలో కాగితాన్ని ఓ డాక్టర్ తీసి మోహన్‌చంద్‌కి ఇచ్చాడు. ఆతృతగా చదువుతున్నాడు మోహన్‌చంద్. నా శరీరం మీద ప్రేమ పెంచుకుని చెయ్యకూడని పని చేశావు. నువ్వు అభిమానించిన, మనసుపడ్డ ఈ శరీరాన్ని నువ్వే బూడిద చేయాలి. ఎంతైనా నువ్వు వ్యామోహపడ్డ శరీరం కదా. చందనపు చెక్కలతో తగలబెట్టు. అందరూ ఒత్తిడి చేశారు. మోహన్‌చంద్ అన్యమనస్కంగా అంత్యక్రియలు చేశాడు. చందనపు చెక్కలతో సహా సరళ శరీరం బూడిదయ్యింది. మోహన్‌చంద్ ఏడుస్తున్నాడు. మోహన్‌చంద్ జాతకంలో కేతు దశ నడుస్తోంది.

మీరు మరిన్ని జరగబోవు సంఘటనలు
తెలుసుకోవాలంటే శుభతిథి పెద్ద పంచాంగము
మరియు **WWW.MULUGU.COM** చూడండి.

## ఆయుర్దాయానికి కారకుడైన 'శని' గ్రహం వలన ఇలాంటి ఫలితాలు సంప్రాప్తిస్తాయి.

నలభై సంవత్సరాల క్రితం గుంటూరు మెడికల్ కాలేజీలో జరిగిన సంఘటన. ఐదుగురు విద్యార్థులు ఎం.బి.బి.ఎస్. మొదటి సంవత్సరం చదువుతున్నారు. వాళ్ళు మంచి మిత్రులు. చక్కగా చదువుకునేవాళ్ళు. ప్రతిరోజు అరండల్‌పేటలో పార్కుకు వచ్చి కులాసాగా కాలం గడిపేవాళ్ళు, అనేకరకాలైన విషయాలు చర్చించుకునేవాళ్ళు. సినిమాలు, క్రీడలు, రాజకీయాలు ఇలా చాలా విషయాల గురించి చర్చించుకునేవాళ్ళు. వీళ్ళలో మెడికో రాజేంద్రప్రసాద్ చాలా తెలివిగలవాడు, ధైర్యవంతుడు, మంచి వాక్చాతుర్యం ఉన్నవాడు. ఓ రోజు దెయ్యాల గురించి టాపిక్ వచ్చింది. అందరూ రకరకాలుగా మాట్లాడుతున్నారు, రాజేంద్రప్రసాద్ మౌనంగా వినేవాడు. దయ్యాలున్నాయని స్నేహితులందరు ఒప్పుకుంటే రాజేంద్రప్రసాద్ ఒప్పుకునేవాడు కాదు. మెడికల్ విద్యార్థులైన మనం దయ్యాలున్నాయని అనుకుంటే మనం చదువుకున్న చదువే దండగ. దయ్యాలు, భూతాలు ఏమీలేవు, ఇలాంటి దిక్కుమాలిన విషయాల గురించి మాట్లాడకండి అని గట్టిగా చెప్పాడు. దయ్యాలున్నాయని మేము నిరూపిస్తాము, నువ్వు ఏ పందెం కాస్తావు ? ఎంత పందెం కాస్తావు ? అని రాజేంద్రప్రసాద్‌ను రెచ్చగొట్టారు. సరే దయ్యాలు లేవని నేను నిరూపిస్తాను. అది ఎలా చెయ్యాలో మీరే చెప్పండి, అన్నాడు. రాత్రి 12 గంటలకు నువ్వు ఒక్కడివే మార్చురి (శవాలు భద్రపరిచే గది) రూమ్‌కి వెళ్ళి రావాలి. అక్కడ ఏదైనా ఒక శవం చేతికి మేకు కొట్టి రావాలి. సరే అన్నాడు రాజేంద్రప్రసాద్. అమావాస్య రోజునే వెళ్ళాలని కూడా తీర్మానించారు. అనుకున్నదాని ప్రకారం టార్చ్‌లైట్ గానీ, అగ్గిపెట్టె లేకుండా చీకటిలో మార్చురి రూమ్‌లోకి వెళ్ళిరావాలి. దానికీ సరేనన్నాడు రాజేంద్రప్రసాద్. అమావాస్య రానేవచ్చింది. అనుకున్న ప్రకారం రాజేంద్రప్రసాద్ వైట్ కోట్ వేసుకుని, కోట్ జేబులో ఒక చిన్న సుత్తె, ఇంకో జేబులో మేకు పెట్టుకుని శవాల గదిలోకి ప్రవేశించాడు. అంతా చిమ్మచీకటిగా ఉంది, భరించలేని దుర్వాసన, మెల్లిగా వెళ్ళి ఓ చోట చేతితో తడిమాడు, అది శవం తలకాయ అని తెలిసిపోయింది. ఆ పక్కనే శవం చేతిని పట్టుకుని అరిచెయ్యి ఎక్కడుందో గ్రహించాడు. చీకట్లో కూడా స్పర్శవల్ల అది చేయి అని తెలిసిపోయింది. జేబులో నుండి ముందుగా మేకు తీసాడు. శవం చేతిపైన ఉంచాడు. కుడివైపు జేబులో నుండి ఒక సుత్తి తీసాడు. సుత్తెతో మేకును మెల్లిగా కొడుతున్నాడు. ఎందుకంటే చీకట్లో ఏమీ కనబడదు కనుక. అలా పదిహేను నిమిషాలు కష్టపడి ఆ మేకుని పూర్తిగా కొట్టేశాడు. మేకు శవం చేతిగుండా లోపలికి వెళ్ళిపోయింది. సుత్తె తీసి జేబులో పెట్టుకుని బయటకు వెళ్దామని వెనక్కి తిరిగాడు. వెంటనే శవం లేచివచ్చి వీపు మీద పడింది. దాంతో భయం కలిగి గుండె ఆగి చనిపోయాడు.

**అసలు విషయం :-** రాజేంద్రప్రసాద్ శవం చేతికి మేకు కొడుతున్న సమయంలో శవం చేతిమీద ఇతని కోటు పడింది. చీకట్లో కనబడక శవం చేతిపైన ఉన్న కోటు మీదుగా మేకు కొట్టాడు. దాని వలన కోటు శవం చేతిలో ఇరుక్కుపోయింది. ఎప్పుడైతే వెనక్కి తిరిగాడో కోటుకి మేకు కొట్టిన కారణం చేత కోటుతో పాటు శవం కూడా లేచింది. దాంతో భయపడి గుండె ఆగి మరణించాడు.

అనవసరమైన సాహసాలు కొన్ని సందర్భాలలో విషాదాన్ని మిగుల్చుతాయి. చిన్న పొరపాటుకు పెద్ద మూల్యం చెల్లించవలసి వచ్చింది.

**www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.**

## గృహంలో అశాంతి
## గ్రహగతులు బాగాలేనప్పడు, గ్రహాలు బలహీనంగా ఉన్నప్పడు రకరకాల దుష్టశక్తుల వల్ల ఇబ్బందులు పడుతూ ఉంటారు.

వెంకటరాజు మున్సిపల్ ఆఫీస్‌లో సూపరింటెండెంట్. పెద్ద గొప్పగా కాకపోయినా కొద్దోగొప్పో ఆస్తులు కూడా ఉన్నాయి. పది ఎకరాల మామిడితోట కూడా ఉంది. ఇతని జాతకంలో చంద్రగ్రహం బలహీనంగా ఉంది. ఇతనికి ఇంట్లో మనశ్శాంతి లేదు. భార్యతో సఖ్యత లేదు. భార్యతో నిత్యం తగాదాలు, లేకపోతే ఆమెకు అనారోగ్యం. ఆయనకు నలుగురు పిల్లలు. ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. పెద్దపిల్లలు ఇద్దరూ చదువుకోరు, చెప్పినమాట వినరు. వద్దన్న పనే చేస్తారు. మిగిలిన ఇద్దరు పిల్లలు బాగా చదువుకున్నా వాళ్ళకు మార్కులు రావు. ఇతనికి ఆఫీస్‌లో నిత్యం ఎవరో ఒకరితో తగదాలు, ఇతను చేయని తప్పులకు కూడా ఇతనే బాధ్యత వహించాల్సి వస్తుంది. ఇతని మీద ఆకాశరామన్న ఉత్తరాలు, పిటిషన్‌లు పెట్టడం, లంచాలు తీసుకుంటున్నాడని ప్రచారం చేయటం, పైఅధికారులతోటి వెంకటరాజు ఇబ్బందులు పడటం, ఈ ఒత్తిడికి షుగరు కూడా వచ్చింది. ఇంట్లో ఎవరికో ఒకరికి అనారోగ్యం, నెలకోసారి ఆస్పత్రిలో చేరవలసిందే, రావలసిందే. పెద్దపిల్లకు పెళ్ళి చేద్దామని సంబంధం చూస్తుంటే, సంబంధాలు దగ్గరగా రావడం దూరంగా వెళ్ళిపోవడం, ఒక్క సంబంధం కుదరడం లేదు. పిల్లకు పెళ్ళిచేయలేని చాతకాని దద్దమ్మవి అని భార్య తిట్ల పురాణం మొదలుపెడుతుంది. ఎంత డబ్బులిచ్చినా చేతిలో నిల్వ డబ్బులు ఉండవు. వీళ్ళు చాలా బాగున్నారని ఇరుగుపొరుగు వాళ్ళకి అసూయ. బంధువులకి కూడా అసూయ. స్నేహితులకు కూడా అసూయ. ఎవరికైనా డబ్బులిస్తే అవి తిరిగిరాకపోగా తగాదాలు, వివాదాలు. ఏదో ఒక కారణంతో భార్యతో ప్రతిరోజు తగాదాలు. ఇవిగాక పిల్లలు తెచ్చే సమస్యలు. వీళ్ళ ఇంటిముందు ఎప్పుడూ ఎండు మిరపకాయలు ఉండేవి. అది ఎవరు పోశారో తెలియదు. మరోసారి నిమ్మకాయల దండ ఉండేది, ఇంటి ముందు అది ఎవరు పెట్టారో తెలియదు, ఇంకోరోజు ఇంటిముందు గుమ్మడికాయ పగలగొట్టి ఉండేది. పిల్లలకు రాత్రిపూట నిద్రపట్టేది కాదు. దెయ్యాలు కనబడుతున్నాయని గోల చేసేవాళ్ళు. జ్వరం వచ్చింది. ఒకరోజు వెంకటరాజుకి విపరీతమైన తలనొప్పి వచ్చింది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. డాక్టర్లు రోగం ఏమీ లేదని అంటారు. అర్ధరాత్రిపూట ఇంట్లో ఎవరో వంట చేస్తున్నట్లు, శబ్దాలు వినబడేవి, తాలింపు వాసన వచ్చేది, గజ్జెల శబ్దం వినబడేది. ఎవరో ఒక స్త్రీ నడుస్తున్నట్లుగా. ఈ రకంగా నానా అవస్థలు పడుతున్నాడు వెంకటరాజు. ఓ రోజు మా గురువుగారి దగ్గరకు వచ్చారు. జాతకాలన్నీ పరిశీలించారు మా గురువుగారు. గ్రహగతులు బాగాలేవు, కొంతమంది శత్రువులు చేసిన పనుల వల్ల ఇంట్లో దుష్టశక్తులు ఆవహిస్తున్నాయి. అందుకే ఇంట్లో గృహశాంతి లేకుండా పోయింది అని చెప్పారు. నేను శ్రద్ధగా వింటున్నాను, ఏం చెప్తారో గురువుగారు అని. గురువుగారు ఒకటే మాట అన్నారు. వెంకటరాజు నువ్వేమి భయపడకు, ఇదిగో నీకు ఈ **నాగబంధాన్ని** ఇస్తున్నాను. ఇది ఎర్రని పొడిలాగా ఉంటుంది అని దానిని ఎలా ఉపయోగించాలో చెప్పారు. వెంకటరాజుగారు దక్షిణ ఇవ్వబోతే మా గురువుగారు వద్దన్నారు. కేవలం నెలరోజుల్లో వెంకటరాజు కుటుంబం ప్రశాంతంగా ఉంది. అమ్మాయికి పెళ్ళి కూడా కుదిరింది. ఎవరికీ అనారోగ్యాలు లేవు. ఉల్లాసవంతమైన వాతావరణం ఏర్పడింది. మా గురువుగారి దగ్గరకు వచ్చి మీ దయవల్ల బాగున్నానని చెప్పి, నమస్కారం చేసి అరటిపండ్లు ఇచ్చి వెళ్ళారు.

ప్రతి సమస్యకు ఒక పరిష్కారమార్గం ఉంటుంది. సమస్యలు వచ్చినప్పుడు భయపడకూడదు. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవాలి. అందుకే అన్నారు మన పెద్దలు శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అని.

## దైవానుగ్రహం ఉంటే గ్రహగతులు కూడా కష్టాల నుండి రక్షిస్తాయి.

గురు, బుధ గ్రహాల వల్ల వైష్ణవ దేవుని అనుగ్రహం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. రాహుగ్రహ అనుగ్రహం వల్ల స్త్రీ దేవతా అనుగ్రహం లభిస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. రామయ్య, సుబ్బలక్ష్మీ దంపతులకు సౌభాగ్యలక్ష్మి ఒక్కతే కూతురు. వీళ్ళు రాజఉమ్మంగిలో ఉంటారు. అక్కడ చిన్న హోటల్ నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీళ్ళు చాలా పేదవాళ్ళు. మధ్యవర్తుల ద్వారా సౌభాగ్యలక్ష్మికి ఓ సంబంధం వచ్చింది. రామాపురం అనే గ్రామంలో సర్పంచ్ కొండబాబు తమ్ముడు సత్తిబాబుకి సౌభాగ్యలక్ష్మిని అడిగారు. కొండబాబు గారిది చాలా సంపన్న కుటుంబం. ఆ చుట్టు ప్రక్కల పది ఊళ్ళలో ఆయనే పెద్ద ఆసామి. ప్రజలలో పలుకుబడి, ధనం కలిగినవాడు. సత్తిబాబుకి సౌభాగ్యలక్ష్మిని ఇచ్చి పెళ్ళి చేయడానికి వాళ్ళ అమ్మానాన్న సంతోషంగా ఒప్పుకున్నారు. సౌభాగ్యలక్ష్మి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి భక్తురాలు. ఆమెకు గురుమహర్దశలో బుధ అంతర్దశ నడుస్తుంది. అమ్మాయిది స్వాతి నక్షత్రం. పెళ్ళి ఖర్చులన్నీ కొండబాబుగారే పెట్టుకుని పెళ్ళి ఘనంగా చేశారు. సౌభాగ్యలక్ష్మి కాపురానికి వచ్చింది. రామాపురంలో ఓ పెద్ద ఇల్లు వాళ్ళది. కొండబాబు లైసెన్స్‌డ్ రేపిస్టు. తాగుడు, పేకాట, స్త్రీ వ్యసనం ఇవన్నీ మామూలే. ఆ ప్రాంతంలో అతనంటే అందరికీ భయం. ఎందుకంటే అతనితో వైరం పెట్టుకున్నవాళ్ళను ఎంతోమందిని చంపించాడు. పోలీసులు ఆ గ్రామానికి రారు, కేసు నమోదు చేయరు. సత్తిబాబు చాలా అమాయకుడు. మానసిక పరిపక్వత లేనివాడు. పొద్దున్నే తొమ్మిది గంటలకు అన్నం తిని గొడ్డలి భుజాన వేసుకుని అడవికి వెళ్ళి కట్టెలు కొట్టి తెచ్చేవాడు. అతనికి అది తప్ప ఇంకా ఏదీ తెలీయదు. కట్టెలు ఇంట్లో కుప్పలు కుప్పలుగా ఉన్నా, అవసరం లేకపోయినా ఆ గొడ్డలి భుజాన వేసుకుని కట్టెలు కొడుతుండేవాడు. ఎక్కడికి వెళ్ళినా ఆ గొడ్డలి భుజాన వేసుకుని వెళ్ళేవాడు. ఒక నెలరోజులు గడిచిన తర్వాత కొండబాబుకి సౌభాగ్యలక్ష్మి మీద కన్నుబడింది. దగ్గరికి పిలిచేవాడు, కాళ్ళు పిసకమనేవాడు, ఒళ్ళు పట్టమనేవాడు, వెకిలి చేష్టలు చేసేవాడు. భర్త అమాయకుడు కావడంతో సౌభాగ్యలక్ష్మి మౌనంగా భరిస్తూ వస్తుంది. కొండబాబు రెండు మూడు సార్లు చేయి పట్టుకుని దగ్గరకు లాక్కుంటే ఈసడించి కొట్టింది. భర్త సత్తిబాబుకి చెప్పింది. అతను పేరుకి సత్తిబాబు కానీ అందరు పిలిచేది గొడ్డలిబాబు అని. ఎన్నిసార్లు గొడ్డలిబాబుకి వాళ్ళ అన్నయ్య గురించి చెప్పినా వెకిలి నవ్వు నవ్వేవాడు. అతనికి ఏమీ తెలిసేది కాదు. చంద్రశేఖరయ్య, దమయంతి దంపతులకు మొదటి సంతానం కొండబాబు. మొదటి భార్య దమయంతి చనిపోయింది. రెండోభార్య రామలక్ష్మి కొడుకు సత్తిబాబు. రామలక్ష్మి కూడా చనిపోయింది. ఆమె చనిపోయిన నెలలోపే చంద్రశేఖర్ చనిపోయాడు. చనిపోయిన దమయంతి అక్క రంగమ్మ ఇంటి బాధ్యతలు తీసుకుంది. కొండబాబుని బాగా చూసుకుంది, చదివించింది. ఆస్తిలో వాటా అడుగుతాడన్న ఉద్దేశ్యంతో ఈ సత్తిబాబుకి చిన్నప్పటి నుండి నల్లమందు వేసేవాళ్ళు. నల్లమందు ప్రభావం వల్ల మానసిక రోగి అయిపోయాడు. కొండబాబుకు ఈ సత్తిబాబు వల్ల ఏ రకమైన సమస్యలు లేవు, రావు. సినిమాకు వెళ్ళినా, గుడికి వెళ్ళినా ఎక్కడికి వెళ్ళినా గొడ్డలి బాబు అంటే సత్తిబాబు గొడ్డలిని వెంటనే తీసుకువెళ్ళేవాడు. ఓ రోజు సాయంత్రం కొండబాబు బాగా తాగి వచ్చి, ఇవ్వాళ నీ సంగతి చూస్తాను అని సౌభాగ్యలక్ష్మి వెంటపడ్డాడు. చీర లాగేసాడు, సౌభాగ్యలక్ష్మి పరుగెత్తుకుంటూ వచ్చింది, కిందపడింది. కొండబాబు వదిలిపెట్టలేదు. జుట్టు పట్టుకుని లాక్కొని వెళ్తున్నాడు. సౌభాగ్యలక్ష్మి జుట్టు విడిపించుకుని రక్షించండి, రక్షించండి అని కేకలు పెట్టింది. నిన్నేవరూ రక్షించలేరు, నేను చెప్పినట్లు చెయ్యి, నాకు లొంగిపో అన్నాడు కొండబాబు మదమెక్కిన

అహంకారంతో అక్కడే పాకలో కూర్చొని అన్నం తింటున్నాడు సత్తిబాబు. పరుగెత్తుకుంటూ వచ్చి సత్తిబాబు కాళ్ళుపట్టుకుని రక్షించండి, రక్షించండి అని ఏడ్చింది. సత్తిబాబు ఇదేమి పట్టనట్లు మెల్లిగా భోజనం చేస్తున్నాడు. తినడంలోనే నిమగ్నమయ్యాడు. పక్కన జరుగుతున్న విషయేమిటో అసలే తెలియదు, దాంతో కొండబాబు మరింత రెచ్చిపోయాడు. సౌభాగ్యలక్ష్మి జుట్టు పట్టుకుని లాగాడు. సౌభాగ్యలక్ష్మి కాలితో ఒక తన్ను తన్నింది. దాంతో కొండబాబు బోర్లాపడ్డాడు. సౌభాగ్యలక్ష్మి అన్నిశక్తులు కూడదీసుకుని వేంకటేశ్వర స్వామీ నన్ను రక్షించు, కనకదుర్గమ్మ తల్లి నన్ను రక్షించు లేదంటే చంపెయ్యి అని పెద్దగా కేకపెట్టింది. కొండబాబు దెబ్బతిన్న బెబ్బులి లాగా ఎవరే నిన్ను రక్షించేది అంటూ సౌభాగ్యలక్ష్మీ మీద పడి గొంతు పిసుకుతున్నాడు. ఇంతలో ఏమయ్యిందో ఏమిటో సత్తిబాబు పక్కనే ఉన్న గొడ్డలి తీసుకుని కొండబాబు మెడకాయ మీద ఒక్కవేటు వేశాడు. తలకాయ తెగి అవతల పడింది. క్షణంలో చచ్చిపోయాడు కొండబాబు. ఇదంతా ఏమీ పట్టించుకోకుండా సత్తిబాబు యథాప్రకారం భోజనం చేస్తూనే ఉన్నాడు. తర్వాత పెద్దమనుషులు, పోలీసులు అందరూ వచ్చారు, జరిగింది తెలుసుకున్నారు, రంగమ్మ కూడా జరిగిన వాస్తవాలు చెప్పింది. పిచ్చివాడు తన భార్యను రేప్ చేస్తుంటే గొడ్డలితో నరికాడు. పోలీసులు కేసు కూడా రాసుకోలేదు. ఆ ఊళ్ళో పెద్దమనుషులు సత్తిబాబుని హాస్పిటల్‌లో చేర్పించారు, సత్తిబాబు జాతకంలో రాహువులో కుజుడి అంతర్దశ పూర్తయ్యింది, గురు మహర్దశ ప్రారంభమైంది. మానసికంగా ఆరోగ్యవంతుడయ్యాడు. ఉన్న సంపదను అనుభవిస్తూ భార్య సౌభాగ్యలక్ష్మీని ప్రేమగా చూసుకుంటూ పదిమందికి అంతో ఇంతో సహాయం చేస్తూ జీవితం గడుపుతున్నాడు.

**ఓం నమో వేంకటేశాయనమః**

## చంద్ర, కుజ గ్రహములు మరియు ఉపగ్రహమైన ఉపకేతు వలన ఇలాంటి ఫలితాలు కలుగుతాయి

నేను ఊళ్ళో లేను. నా మేనకోడలు పెళ్ళికి కుటుంబంతో సహా శ్రీకాకుళం వెళ్ళాను. శ్రీకాకుళంలో దాదాపు నెలరోజులు ఉన్నాను. స్వామినాథన్ గారి భార్య సువర్ణాదేవి, వాళ్ళ అబ్బాయి పేరు దుర్గాప్రసాద్. నీరజ అనే అమ్మాయితో దుర్గాప్రసాద్ పెళ్ళి నిశ్చయమైంది. స్వామినాథన్ గారు నా దగ్గరకు వచ్చారు. మీరు ఊళ్ళోలేని సమయంలో ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకోవలసి వచ్చింది. మా అబ్బాయి దుర్గాప్రసాద్ పెళ్ళి నిశ్చయం చేశాము. తప్పని పరిస్థితిలో అవతలి వాళ్ళు తొందరపెడితే నిశ్చితార్థం చెయ్యక తప్పలేదు అని అన్నాడు. సరే ఇంతకి విషయం ఏమిటని అడిగాను. ఆయన భార్య సువర్ణాదేవి, దుర్గాప్రసాద్ జాతకం పెళ్ళి నిశ్చయమైన నీరజ జాతకం చూపించారు. నేను రెండు జాతకాలు జాగ్రత్తగా పరిశీలించాను. వీళ్ళిద్దరు కలిసి ఉండలేరు. మీ అబ్బాయి జాతకంలో వివాహపరమైన దోషం ఉంది. ఆ అమ్మాయి నీరజ జాతకం ఏ మాత్రం బాగాలేదు. ఈ పెళ్ళి చేయడం వలన మీరు చాలా ఇబ్బందులు పడతారు. ఆపైన మీ ఇష్టం అన్నాను. నేను వద్దని చెప్పడంతో వాళ్ళు అంగీకరించారు. ఆడపిల్ల తరుపువాళ్ళు ఒప్పుకోలేదు. మాకు మంచి సంబంధాలు పోయాయి, నిశ్చితార్థం అయిన పిల్లని ఎవరు చేసుకుంటారు. ఇద్దరూ దండలు మార్చుకున్నారు, ఉంగరాలు మార్చుకున్నారు, ఫోటోలు తీశారు, వీడియో తీశారు, నిశ్చితార్థం అయిన తరువాత మీరు ఇలా మాట్లాడడం ఏమాత్రం పద్ధతి కాదన్నారు. ఇక చేసేది లేక భగవంతుని మీద భారం వేసి

దుర్గాప్రసాద్‌కు నీరజకు పెళ్ళి చేశారు. అమ్మాయి కాపురానికి వచ్చింది. ఇంట్లో ఎవరితో మాట్లాడేది కాదు. పొద్దునే ఏడుగంటలకు అన్నం తినడం, సాయంత్రం 6 గంటల వరకు నిద్రపోవడం, తరువాత లేచి స్నానం చేసి అన్నం తినడం, పడుకొని మరుసటి రోజు ఉదయం 7 గంటలకు లేచేది. భర్తతో ఒక మాటా లేదు, పలుకూ లేదు. భార్యాభర్తల మధ్య సంసారం అసలే లేదు. ఇదేమిట్రా ఇదేమి ఖర్మ మాకు అని ఇంట్లోవాళ్ళు బాధపడ్డారు. ఓ రోజు ఉదయం పదిగంటల ప్రాంతంలో స్వామినాథన్ గారు ఆయన భార్య సువర్ణాదేవి వాళ్ళ అబ్బాయి దుర్గాప్రసాద్ వరండాలో కూర్చొని మాట్లాడుకుంటున్నారు. ఇంతలో తలుపు భళ్ళున తెరిచిన శబ్దం అయ్యింది. ఏమిటా అని తలుపు వైపు చూసారు. దుర్గాప్రసాద్ భార్య నీరజ జుట్టు విరబోసుకుని, మొహం మీద పెద్ద బొట్టుపెట్టుకుని ఏం జేస్తున్నార్రా ఇక్కడ – నేనే చంద్రముఖిని– నువ్వు బాహుబలివా – భళ్ళాలదేవున్ని ఒంటిచేతితో చంపా – నా వెనుక కాటమరాయుడు ఉన్నాడు, నా ముందు గబ్బర్‌సింగ్ ఉన్నాడు – మగధీర నా దెబ్బకు పారిపోయాడు – అత్తారింటికి దారేదిరా – శతమానంభవతి అన్న వెధవ ఎవడురా – మిమ్మల్ని ఇప్పుడే చంపుతాను– నేను దేశముదురుని – అర్జున్‌రెడ్డి ఎక్కడరా – అని పెద్దపెద్దగా కేకలు పెడుతూ అక్కడున్న బెల్టు తీసుకుని ముగ్గురిని చావబాదింది. చెప్పులతో కొట్టింది. చాంతాడు రెండు చేతులతో పట్టుకుని పనిమనిషి, పనిమనిషి కూతురిని కూడా పిచ్చికొట్టుడు కొట్టింది. వీళ్ళకు మతిపోయింది. ఒంటినిండా దెబ్బలు, వరండా నిండా రక్తం. ఇక ఆ అమ్మాయి గురించి ఎంక్వైరీ చేస్తే ఆ అమ్మాయికి హిస్టిరియా ఉందని, మెంటల్ డిజార్డర్ ఉందని, ట్రీట్‌మెంట్ నడుస్తుందని తెలిసింది. ఏనాడు ఏం పాపం చేశానురా బాబు అని బాధపడి ఆ రాత్రి ఎలాగో పడుకున్నారు. మరుసటి రోజు ఉదయం మళ్ళీ పది గంటలకు ఒరేయ్ పిచ్చివెధవల్లారా విరాట్ కోహ్లీకి బ్యాటింగ్ నేర్పింది నేనేరా – పి.వి. సింధూకి నేనేరా కోచింగ్ ఇచ్చింది – రాజమౌళి నా దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేశాడురా – బోయపాటి శీనుకి డైరెక్షన్ నేర్పింది నేనేరా – డైరెక్టర్ రాఘవేంద్రరావుకి పాటలు ఎలా తియ్యాలో నేర్పింది కూడా నేనేరా – నేను చంద్రముఖిని అర్థమైందా – రేపు రుద్రమదేవి అవతారంలో వస్తా జాగ్రత్త. స్వామినాథన్ దంపతులు వాళ్ళ అమ్మానాన్నకు కబురుపెట్టి విషయమంతా చెప్పారు. పెద్దమనుషులు రాజీప్రయత్నాలు చేశారు. మ్యూచువల్ డైవర్స్ తీసుకునేట్లు, అమ్మాయికి భరణం కింద యాభై లక్షలు, పెళ్ళికైనా ఖర్చు యాభై లక్షలు మొత్తం కోటి రూపాయలు ఇచ్చి విడాకుల ఒప్పందం చేసుకున్నారు. విడాకులు మంజూరయ్యాయి. పాపం వీళ్ళకు మిగిలింది ఆ అమ్మాయి కొట్టిన దెబ్బలు, ఎంతోకాలంగా దాచుకున్న కోటిరూపాయలు పోయాయన్న బాధలు తప్ప.

## శనైశ్చరుని (శనేశ్వరుని) అనుగ్రహం ఉన్నవాళ్ళు ఎలాంటి సమస్య వచ్చినా బయటపడతారు.

ఈశ్వర కుమార్, జయలక్ష్మీ వీళ్ళిద్దరికీ పెళ్ళి చేద్దామని అందరూ నిర్ణయించుకున్నారు. జయలక్ష్మీ తండ్రికి ఈ సంబంధం అంతగా నచ్చకపోయినా వాళ్ళు కోటీశ్వరులు కావడంతో ఈ సంబంధం ఒప్పుకున్నాడు. పరంధామయ్యగారు ఈశ్వర్‌కుమార్, జయలక్ష్మీ జాతకాలు నాకు చూపించారు. ఆయన నాకు బాగా సన్నిహితుడు, ఇద్దరి జాతకాలు పరిశీలించి, జాతకాలు కలవలేదు, బాగాలేవు, పైగా ఇద్దరి జాతకాలలో గండాలున్నాయి. ఈ వివాహం చేయవద్దు, కాదుకూడదు చేయాలనుకుంటే ఒక సంవత్సరం ఆగి వివాహం చేయండి అని చెప్పాను. మరుసటి రోజు వచ్చి పరంధామయ్యగారు ఇంట్లోవాళ్ళు, బంధువులు ఒప్పుకోవడం

లేదండి, పెళ్ళి చేయాల్సిందేనని గట్టిగా పట్టుబట్టారు, నేను ఏమీచేయలేని స్థితిలో ఉన్నాను. ఈ రోజుల్లో కూడా జాతకాలు ఏమిటి ? అని నా మీద విరుచుకుపడ్డారు. మరి నన్ను ఏం చేయమంటారో చెప్పండి. మానవ ప్రయత్నం తప్ప మనం చేయగలిగింది ఏమీ లేదు, ఇద్దరి జాతకాలు కలవలేదు, దశలు అస్సలు బాగుండలేదు. అమృతమహాపాశుపత హోమం, మృత్యుంజయ హోమం చేయించి ఈ వివాహం చేయండి, కొంతలో కొంత మేలు జరుగుతుందేమో చూద్దాము. ఇది తప్పనిసరి పరిస్థితిలో మీకు ఇస్తున్నటువంటి సలహా, ఇంతకంటే నేను ఏమీ చేయలేను. అమ్మాయి తరుపువాళ్ళు ఈ పూజలు, యజ్ఞయాగాల మీద మాకు నమ్మకం లేదు అని తేల్చిచెప్పారు. ఇక చేసేది లేక తన కుమారుడు ఈశ్వర్‌కుమార్ పేరుమీద నేను చెప్పిన పూజలు చేయించాడు. వివాహం ఘనంగా చేశారు, పెళ్ళికి నేను వెళ్ళలేదు. పెళ్ళైన తరువాత ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీ సింగపూర్, హాంకాంగ్, అండమాన్, గోవా అన్ని ప్రదేశాలు తిరిగి, హిమాచల్ ప్రదేశ్ వచ్చారు. మూడు రోజులపాటు బాగా సంతోషంగా గడిపారు. జయలక్ష్మీకి స్కేటింగ్ పిచ్చి, గతంలో చాలాసార్లు స్కేటింగ్ చేసింది. నాలుగవ రోజున ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీ స్కేటింగ్ చేస్తున్నారు. జయలక్ష్మీ చాలా స్పీడ్‌గా ముందుకెళ్ళిపోతుంది. ఆ ఎదురుగుండా ఒక లోయ ఉంది, ఈశ్వర్‌కుమార్ భయపడ్డాడు, జయ జయ అని నాలుగుసార్లు పిలిచాడు. ఆ అమ్మాయి స్కేటింగ్ చేసే ఉత్సాహంలో ఉంది, ఈశ్వర్‌కుమార్ మాటలకు రెస్పాండ్ కాలేదు. అదే సమయంలో ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు మఫ్టీలో వీళ్ళకు ఒక వందగజాల దూరంలో నిలబడ్డారు. ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీని ఆపడానికి ప్రయత్నం చేస్తున్నాడు. అతని ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. జయలక్ష్మీ స్పీడుగా స్కేటింగ్ చేస్తూ ఆ వేగానికి ఎదురుగా ఉన్న లోయలో పడిపోయింది. ఈశ్వర్ లోయ దగ్గరకు వచ్చి లబో దిబోమని ఏడుస్తున్నాడు. పెద్దవాళ్ళకు ఫోన్ చేశారు, తెలిసిన వాళ్ళందరికీ ఫోన్ చేసి చెప్పాడు. బంధువులంతా హిమాచల్‌ప్రదేశ్ వచ్చారు. అక్కడ స్థానిక ప్రభుత్వ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి విన్నపంతో అక్కడివాళ్ళు చాలాకష్టపడి లోయలో ఉన్న జయలక్ష్మీ శవాన్ని పైకి తీశారు. హాస్పిటల్‌లో పోస్ట్‌మార్టం చేశారు. కాళ్ళు, చేతులు అన్ని విరిగిపోయి ఉన్నాయి అని ఆసుపత్రి వర్గాలు చెప్పాయి. అందరూ శోకసముద్రంలో ఉన్నారు. ఈశ్వర్‌కుమార్ పరిస్థితి చెప్పక్కర్లేదు. జయలక్ష్మీ తండ్రి జానకిరామయ్య, జయలక్ష్మీ అన్నయ్య రామక్రిష్ణ ఇద్దరు కలిసి ఏం మాట్లాడుకున్నారో కానీ ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీని లోయలోకి తోసి చంపాడని పోలీస్ కంప్లైంట్ ఇచ్చారు. పోలీస్‌లు విచారణ నిమిత్తం ఈశ్వర్‌కుమార్‌ను స్టేషన్‌కి తరలించారు. బంధువులలో అలజడి ఏర్పడింది. ఈశ్వర్‌కుమార్ అలా ఎందుకు చేస్తాడు అని బంధువులందరూ ఈశ్వర్‌కుమార్‌కి అనుకూలంగా మాట్లాడారు. వాదోపవాదాలు చాలాసేపు జరిగాయి, చివరికి జానకిరామయ్య (జయలక్ష్మీ తండ్రి) రామకృష్ణ (జయలక్ష్మీ అన్న) వాళ్ళ మనసులో మాట బయటపెట్టారు. ఓ యాభైలక్షలు ఇస్తే కేసు విత్‌డ్రా చేసుకుంటామని చెప్పారు. ఈలోపు పోలీస్‌స్టేషన్‌లో ఈశ్వర్‌కుమార్‌ని పోలీస్ అధికారులు ప్రశ్నిస్తున్నారు. ఈశ్వర్‌కుమార్ జరిగిందంతా చెప్పాడు. అంతలో ఇద్దరు పోలీస్ ఆఫీసర్లు వచ్చారు, వాళ్ళు ఈశ్వర్‌కుమార్‌ని చూడడంతోనే నువ్విక్కడికి ఎందుకు వచ్చావు ? అని అడిగారు. నా భార్యను నేను చంపానని నన్ను ఇక్కడికి తీసుకువచ్చారు. నేను ఏ తప్పు చేయలేదు. ఆ అమ్మాయే స్పీడ్‌గా స్కేటింగ్ చేసుకుంటూ వెళ్ళి లోయలో పడిపోయింది అని చెప్పాడు. వెంటనే ఆ

**www.mulugu.com చూడండి. ప్రతిరోజు ఉ॥ 8 గం॥లకు స్టార్ మా టీవీలో రాశిఫలాలు కార్యక్రమం తప్పక చూడండి, కొన్ని విలువైన విషయాలు తెలుస్తాయి.**

పోలీస్ ఆఫీసర్లు అవును నువ్వు చెప్పింది నిజమే కదా, ఆ అమ్మాయి లోయలో పడటం మా కళ్ళారా చూసాము, ఇంతలో డి.ఎస్.పి గారు వచ్చారు.

ఈ పోలీస్ ఆఫీసర్లు ఇద్దరూ ఈశ్వర్‌కుమార్ తప్పేమి లేదు, ఆ సమయంలో మేము కూడా అక్కడే ఉన్నాము, ఈశ్వర్‌కుమార్‌కి ఆ అమ్మాయికి నాలుగు వందల మీటర్ల పైగానే దూరం ఉంటుంది, ఇతను అమాయకుడు ఇతని తప్పేమీ లేదు ఆ అమ్మాయే అతివేగం వల్ల లోయలో పడిపోయింది. ఆ అమ్మాయి చావుకి ఇతనికి ఏమాత్రం సంబంధం లేదు అని చెప్పారు, స్టేట్‌మెంట్‌లో కూడా వ్రాసి ఇచ్చారు. డి.ఎస్.పి.గారికి అంతా అర్థమైంది. ఈశ్వర్‌కుమార్‌కి ఏ సంబంధం లేదని పంపించేశాడు. జానకిరామయ్య, రామక్రిష్ణ ఇద్దరూ వెళ్ళి ఈశ్వర్‌కుమార్ జయలక్ష్మీని హత్యచేశాడని పదేపదే చెప్పినా వినిపించుకోలేదు. ఇద్దరు సి.ఐ.డి. ఆఫీసర్స్ చెప్పారు. ఇది యాక్సిడెంటల్‌గా జరిగిందే, కావాలని చేసింది కాదు, ఈశ్వర్‌కుమార్ ఆ అమ్మాయిని చంపనే లేదు, మీకేమైనా సందేహాలు ఉంటే వెళ్ళి ఎస్.పి. గారికి చెప్పుకోండి, లేదంటే కోర్టుకెళ్ళండి, నేను తెలిసి తెలిసి ఒక అమాయకుడిని అరెస్టు చేయను, శిక్షించను. ఇక మీరు బయలుదేరండి అని స్పష్టంగా చెప్పాడు. తరువాత జరగవలసిన కార్యక్రమాలన్ని చకచకా జరిగిపోయాయి. ఈశ్వర్‌కుమార్ క్షేమంగా బయటపడ్డాడు. పరంధామయ్యగారు చేసిన పూజలు ఫలించాయని భగవంతుడికి నమస్కారం పెట్టుకున్నాడు. లేకపోతే ఉరిశిక్షకానీ, యావజ్జీవ కారాగార శిక్ష కానీ పడి ఉండేది అని అనుకున్నాడు. జ్యోతిష్యం నమ్మకం కాదు, ఇది ఒక శాస్త్రం. వేద పురుషులు, మునులు, మహానుభావులు, తమ తపోశక్తిని ధారపోసి, లోకానికి మేలు జరగాలనే ఉద్దేశ్యంతో ఈ జ్యోతిష్య శాస్త్రాన్ని మనకు అందించారు. అందరికీ పేరుపేరున నా నమస్కారాలు.

## ఆయుర్ధాయానికి శని కారకుడు

జీవితంలో జాతకంలో ఎన్ని యోగాలు ఉన్నా అనుభవించడానికి ఆయుర్ధాయం లేకపోతే ఉన్న యోగాలన్నీ వ్యర్థమే. ఆయుర్ధాయానికి శని కారకుడు, అందుకే ఈయనకు ఎంతో ప్రాధాన్యత ఉంది. సోమయ్య అనే రైతు వ్యవసాయంలో బాగా నష్టపోయాడు. అప్పుల బాధ ఎక్కువైంది. ఆదుకునేవాళ్ళు ఎవరూ లేరు. అప్పుల బాధ భరించలేక జీవితం మీద విరక్తి పుట్టి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్పృహతప్పిన సోమయ్యని ఊళ్ళోవాళ్ళు హాస్పటల్‌కి తీసుకువెళ్ళారు. హాస్పటల్ చాలా దూరం. వెంటనే వైద్యం చేయించకపోతే బ్రతకడు. చివరికి నాలుగు గంటల తర్వాత హాస్పటల్‌కి చేర్చారు. వైద్యులు వైద్యం ప్రారంభించారు. వైద్యం చేసిన 15 నిమిషాల్లోనే సోమయ్య లేచి కూర్చున్నాడు, మామూలు మనిషయ్యాడు. కాకపోతే రెండుసార్లు వాంతులు చేసుకున్నాడు. అందరూ ఆశ్చర్యపోయారు. శక్తివంతమైన పురుగుల మందు లీటర్ తాగినా, చావకుండా ఎలా బయటపడ్డాడు. నిదానంగా ఎంక్వైరీ చేస్తే అతను తాగింది డూప్లికేట్ పురుగుల మందు, అందుకే బ్రతికాడు. జాతకంలో ఆయుర్ధాయం ఉంటే సముద్రం మధ్యలో పడేసినా ఈదుకుంటూ ఒడ్డుకు వస్తారు.